

విద్యార్థులకు అభినందనలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్

16లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 31

సహర్
ఉ॥ 04 : 43




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 03, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

- పరీక్షకు హాజరుకానున్న 16,873 మంది విద్యార్థులు
- ఖమ్మం జిల్లావ్యాప్తంగా 103 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు
- కంపోజిట్ కోర్సులకు చివరి 20 నిముషాల బిట్ పేపర్
- పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు



2లో..

- భద్రాద్రి కొత్తగూడెంజిల్లా వ్యాప్తంగా 72 పరీక్షా కేంద్రాలు
- అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ : డీఈవో



2లో..

- ఏప్రిల్ మొదటి వారంలో భానుడి భగభగలు
- రోజురోజుకి పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు



## భానుడి ప్రతాపం

**ఖమ్మం ప్రభాతవార్త:** వేసవిలో ఎండలు తీవ్రమవడంతో గ్రామాల్లోని ప్రజలు, కూలీలు, రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు అల్లాడుతున్నారు. రోజు రోజుకి పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలతో, భానుడి ప్రతాపంలో బయటికి రావాలంటే ప్రజలు జంకుతున్నారు. ఎండలు తీవ్రంగా కొడుతుండడంతో నడివేసవిలో ఈ నెల చివరి, మే నెలలో ఎండలు ఎలా ఉండబోతాయని తలుచుకుంటేనే దడ పుడుతుంది.

పగటి ఉష్ణోగ్రలు, ఉక్కపోతతో బయటికి వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణగ్రతలు పెరుగుతుండడంతో పగటి వెళల్లో రోడ్లు నిర్మాణుష్యంగా దర్శనమిస్తున్నాయి. భానుడి తాపానికి తట్టుకోలేక ప్రజలు కొబ్బరి బొండాలు శీతల పానీయాల

## సీఎం సారూ... కరుణించండి !!

- -సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల వినతి
- -శ్రమదోపిడికి గురువుతున్న 21వేల మంది ఉద్యోగులు

భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్ళు .. నిధులు .. నియామకాలలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని, అదే ఎజెండా తీసుకుని ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమం నడిపిన కేసిఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సుమారు 21వేల మంది కలిగిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల శ్రమ దోపిడిని అర్ధం చేసుకుని తగు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ అనేక దఫాలుగా ఆందోళన చేస్తున్నారు. అందరి బాధలు ఆలపించే సీఎం సారూ తమ బాధలను కూడా ఆలకించమని సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు విన్నవించుకుంటున్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్, సీఆర్పీ, ఎంఐఎస్సీఓఎస్, ఐఈఆర్పీఎస్, డీపీవో స్టాఫ్ విభాగాల్లో 21 వేల మంది 15 ఏళ్ళుగా వెట్టి చాకిరి చేస్తున్నారు. వారి జీవితాల్లో వారి ఉద్యోగ ఎదుగుదలలో ఎటువంటి మార్పులు జరగలేదు. టీఆర్ఎస్ ఇప్పుడు బీఆర్ఎస్‌గా రూపాంతరం




2లో..



6లో...

## ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

## క్రమబద్ధీకరణ పట్టాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ అనుదీప్

16లో...

## నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ఎమ్మెల్యే

- నిత్యం ప్రజా సేవకే అంకితమైన కృషీవలుడు
- సండ్రకు కితాబిచ్చిన ఎంపీలు బండి, రవిచంద్ర
- ఘనంగా బీఆర్ఎస్ సత్తుపల్లి ఆత్మీయ సమ్మేళనం



14లో...



# నేటి నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం

- పరీక్షకు హాజరుకానున్న 16,873 మంది విద్యార్థులు
- జిల్లావ్యాప్తంగా 103 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు
- కంపోసిట్ కోర్సులకు చివరి 20 నిముషాల బిట్ పేపర్
- ఐదు నిముషాలు ఆలస్యమైనా అనుమతి
- పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు



**ఖమ్మం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**
నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. గంట ముందు నుంచే పరీక్షా హాల్లోకి విద్యార్థులను అనుమతించనున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎవరైనా లేటుగా వచ్చినట్లయితే ఐదు నిముషాలు ఆలస్యమైనా కూడా అనుమతిస్తారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అవతవకలకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా 16,873 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. వీరిలో 8,760 మంది బాలురు, అదేవిధంగా 8113 మంది బాలికలు పరీక్షకు హాజరు కానున్నారు. జిల్లావ్యాప్తంగా 103 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో ఫెయిలై తిరిగి ప్రైవేట్‌గా పరీక్ష రాస్తున్న విద్యార్థులు 443 మంది ఉండగా వీరికి 2 పరీక్షా సెంటర్లను ఏర్పాటు చేశారు. రెగ్యులర్ విద్యార్థులకు ఎ,బి,సి కేటగిరీలుగా విభజించి పరీక్షా సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ విద్యాసంవత్సరం కొత్తగా పరీక్ష రాసే రెగ్యులర్ విద్యార్థుల కోసం ఎ-కేటగిరి కింద 64, ప్రైవేట్ కేటగిరీ క్రింద 2 మొత్తం 66 సెంటర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా బి- కేటగిరీ క్రింద 17 సెంటర్లు, సి-కేటగిరీ క్రింద 20తో కలిపి మొత్తం 101 రెగ్యులర్ విద్యార్థుల కోసం సెంటర్లు ఏర్పాటు చేయగా మరో 2 ప్రైవేట్‌గా పరీక్ష రాసే విద్యార్థుల కోసం ఈ పరీక్షా సెంటర్లను ఏర్పాటు చేశారు. మొత్తంగా జిల్లాలో 103 పరీక్షా కేంద్రాల్లో 16,873 మంది పరీక్షలు రాయనున్నారు.

పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం 103 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, మరో 105 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించారు. 23 పేపర్ కస్టోడియన్స్, మరో 23 జాయింట్ కస్టోడియన్స్, 16 సి- సెంటర్ కస్టోడియన్స్, 6 రూట్ ఆఫీసర్స్‌ను నియమించారు. సిట్టింగ్ స్క్వాడ్ క్రింద 87 మందిని, ఇన్విజిలేటర్స్ 2026 మందిని, అదేవిధంగా ఫ్లయ్యింగ్ స్క్వాడ్ మరో 6 గురిని ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 13 వరకు కొనసాగనున్నాయి. ఒకేషనల్ విద్యార్థులు మినహాయిస్తే మిగిలిన విద్యార్థులకు ఈనెల 11న పరీక్షలు ముగియనున్నాయి. కట్టుదిట్టమైన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ నేతృత్వంలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు.

**- పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు నిషేధం:**
పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షా హాల్లోకి సెల్‌ఫోన్లు తీసుకురాకుండా నిషేధం విధించారు. వీటికి తోడు ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు తీసుకురాకుండా ఆంక్షలు విధించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. ఆయా పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సెంటర్ల వద్దనే వైద్య సిబ్బందిని నియమించారు. త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, ఓఆర్ ప్యాకెట్లను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష రాసే విద్యార్థుల్లో కంపోసిట్ కోర్సుల్లో ఉన్న విద్యార్థులకు చివరిగా 20 నిముషాలు బిట్ పేపర్లను అందివ్వనున్నారు. కరోనా తరువాత జరుగుతున్న పది పరీక్షలకు ఈ సంవత్సరం నూతన మార్పులు చోటుచేసుకున్నాయి. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా సిద్ధం కావాలి. పరీక్షా కేంద్రానికి చేరుకునే క్రమంలో ట్రాఫిక్ సమస్యల్లో చిక్కుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా పరీక్షా సమాయానికి కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చర్యలు చేపట్టాలి. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టింది.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 72 పరీక్షా కేంద్రాలు
- అన్ని కేంద్ర్రాల్లో సీసీ కేమేరాలు ఏర్పాటు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ : డీఈవో

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగనుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 72 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 70 కేంద్రాలను రెగ్యులర్ విద్యార్థులకు, 2కేంద్రాలను ప్రైవేట్ విద్యార్థులకు కేటాయించారు. జిల్లాలో మొత్తం 12,492 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 6075 మంది బాలురు, 6417 మంది బాలికలు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 299 పాఠశాలల్లో చదువుతున్న ఈ విద్యార్థులందరూ పదవ తరగతి పరీక్ష రాయనున్నారని, 471 మంది ప్రైవేట్ విద్యార్థులు కూడా పరీక్ష రాయనున్నారు. నిమిషం నిబంధన అమలు చేయడంతో విద్యార్థులందరూ పరీక్షా సమయం కంటే గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాలకు వంద మీటర్ల దూరం వరకు జిరాక్సు సెంటర్లు, నెట్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా, ప్రైవేట్ యాజమాన్యాలు హాల్ టిక్కెట్లు జారీ చేసే విషయంలో ఇబ్బందులు కలిగించినా వెంటనే 9396654181 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## భానుడి ప్రతాపం..

(మొదటి పేజీ తరువాయి..)



జ్యూసులతో సేద తీర్చుతున్నారు. వేసవిలో కూలర్లు, ఏసీలు అమ్మకాలకు సిద్దంగా ఉంచారు. మట్టి కుండలు అమ్మకాలు ఊపందుకున్నాయి. వేసవిలో మట్టి కుండలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది. ఎండ తీవ్రతకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి.

**జాగ్రత్తలు పాటించాలి:**
ఎక్కువగా ఉండడం వలన మనిషి శరీరంలో ఖనిజలవణాలు తగ్గిపోవడంతో ఎండల తీవ్రత పట్ల జాగ్రత తీసుకుని వైద్యుల సలహాలు సూచనలు పాటించాలి. పగటి వేలలో బయటికి వెళ్లే పనులను మానుకోవాలి. వదులైన తెల్లని లేదా లేత రంగు కాటన్, నూలు దుస్తులను ధరించాలి. నెత్తిపై టోపీ రుమాలు కట్టుకోవాలి. తప్పనిసరిగా వెళ్లాలంటే వెంట గొడుగు, మంచినీళ్లను తీసుకొని వెళ్లాలి. ఉదయం 10 గంటల లోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత పనులను చూసుకుంటే మంచిది. ఎండ ఎక్కువ ఉన్న రోజుల్లో గొడుగులు తప్పనిసరిగా వాడాలి. ఎక్కువగా మంచినీళ్లు తాగాలి కొబ్బరి బోండాలు, జ్యూస్ సేవించాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోస్ నీరు, ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణాన్ని త్రాగాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటించి వేసవి తాపం నుండి కాపాడుకోవాలి.

**వడదెబ్బ లక్షణాలు:**
వేసవిలో వడదెబ్బ లక్షణాలు తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండడం, మత్తు నిద్ర, కలవరింతలు, పిట్స్, పాక్షిక లేదా పూర్తి ఆపస్మారక స్థితి.

**వడదెబ్బ తగిలితే చేసే ప్రథమ చికిత్స:**
వడదెబ్బ తగిలిన వారిని సీసల శీతల ప్రదేశానికి వెంటనే తరలించాలి. వడదెబ్బకు గురైనా వారిని చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరమంతా తుడుస్తూ ఉండాలి. ప్యాన్ కింద ఉంచాలి. వడదెబ్బ గురైన వారి ఆరోగ్య పరిస్థితులో ఆశించిన మార్పు లేనిచో శీతల వాతావరణంలో దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

## సీఎం సారూ ... కరుణించండి !!

చెందినందుకు ఇక తమ జీవితాలు కూడా మారుతాయని ఆ ఉద్యోగులు ఆశపడుతున్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలైన ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, ఒడిస్సా, రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న కస్తూర్బా గాంధీ పాఠశాలలు జూనియర్ కళాశాలలో పాటు ఇతర గురుకులాల్లో పనిచేస్తున్న బోధన భోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రతను కల్పించాయి. అదేవిధంగా సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న వివిధ విబాగాలకు చెందిన మొత్తం కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాయి. కాగా తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధంగా తమ తమ ఉద్యోగులను క్రమబద్దీకరించి భద్రత కల్పించాలని ముఖ్యమంత్రిని ఆయా ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అనేక అంశాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారని .. ఈ విషయంలో కూడా పెద్ద మనస్సుతో తమ కాంట్రాక్ట్ ఉద్యోగులందరికి క్రమబద్ధీకరించి తాము కూడా తల ఎత్తుకొని ఉద్యోగాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్లు గురుకులాల్లో టీచర్లను సేపు ఆశా వర్కర్లతో సహా అనేక విభాగాల్లోని వారికి క్రమబద్ధీకరణ చేశారని, క్రమబద్ధీకరణ జరగని కొందరికి వేతనాలను పెంచి వారికి కూడా ఉద్యోగ భద్రత కల్పించారని ఆయా సంఘాలు పేర్కొంటున్నాయి. తమ ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించి ఆదుకోవాలని కోరుతున్నారు.

**-కేజీబీవీలోనే 14,100 ఉద్యోగులు ఉన్నారు ...**
రాష్ట్ర వ్యాప్తంగా 470 కేజీబీవీ పాఠశాలలు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు బోధన, భోధనేతర ఉద్యోగులు 14వేల ఒక 100 మంది పనిచేస్తున్నారు. వీరిలో ఎస్వో, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు, (సీఆర్‌టీ), అదేవిధంగా పీజీ సీఆర్టీలు, పీఈటీలు, డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్‌సీ) ద్వారా రూల్ ఆఫ్ రోస్టర్ విధానంలో ఎంపికై పనిచేస్తున్నారు. గత 15 ఏళ్ళకు పైబడి వీరంతా కాంట్రాక్ట్ పద్ధతిలోనే పనిచేస్తున్నారు. ప్రస్తుతం వారికి ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు కనీస వేతనాలు కంటే ఆలా తక్కువ. ఒక విధంగా వారు తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఇది వరకే పిఆర్సీ కమిటీ కూడా వీరికి కనీసం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదించింది. అదేవిధంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా వీరికి పే స్కేల్ తప్పనిసరిగా అమలు చేయాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికి ఇవి ఏవీ కూడా అమలుకు నోచుకోలేదు. కేజీబీవీలో భోధనేతర సిబ్బంది, ఏఎన్ఎం, అటెండర్, అకౌంటెంట్, వాచ్ ఉమెన్, కుక్, కంప్యూటర్ ఆపరేటర్, స్కావెంజర్ ఇలా వివిధ విభాగాలలో పనిచేసేవారు చాలీ చాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్నారు. ఇదిలా ఉంటే కరోనా సమయంలో కూడా కేజీబీవీలో విద్యార్థుల ప్రతిభ విద్యాశాఖ మంత్రి చేత కూడా ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే.

ఇక అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయానికి వస్తే ... వీటిలో బాయ్స్ విద్యాభోదన జరుగుతోంది. ఈ పాఠశాలల్లోనూ బోధన, భోధనేతర సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిలోనే పనిచేస్తున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో సీఆర్పీలు, ఎంఐసీఎస్ఓఎస్‌లు, ఐఈఆర్‌పీఎస్, డీపీవో స్టాఫ్ విభాగాల్లో అనేకమంది ఉద్యోగులు చాలి చాలని జీతాలతో పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగులంతా క్రమబద్ధీకరణకు పూర్తిస్థాయిలో అర్హత కలిగి ఉన్నారు. ఇదిలా ఉంటే కేజీబీవీలో పనిచేసే ఉద్యోగులు అంతా పేద మధ్యతరగతికి చెందిన మహిళలే. నైట్ డ్యూటీతో సహా అనేక ప్రయాసలు కూర్చి ఉద్యోగాలు చేస్తున్న వీరి ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు చేయూతనివ్వాలని ఆయా సంఘం నాయకులు కోరుతున్నారు. ఇప్పటికే దాదాపు నాలుగు రాష్ట్రాల్లో ఈ ఉద్యోగులను క్రమబద్ధీకరించినందున తెలంగాణ రాష్ట్రంలోనూ క్రమబద్ధీకరించి దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి నిలవాలని 21 వేల మంది ఉద్యోగులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఎమ్మెల్యే రాములునాయక్‌కి వినతి

వైరా, ఏప్రిల్02,ప్రభాతవార్త:

వైరా మండల సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం తమ సమస్యలను పరిష్కరించాలని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌కి పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సత్యనారాయణ, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైరా మండల సమగ్ర శిక్ష అధ్యక్షులు కె.రవిబాబు, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రవికుమార్, మహిళా అధ్యక్షురాలు కురిశెట్టి సైదమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు అనుబంధంగా ఉన్న సమగ్ర శిక్షా యందు 21వేల మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన గత 20 సంవత్సరాల నుంచి విధులను నిర్వహిస్తున్నారని, వారి సేవలను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని, భారత



అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతం అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేసిన విధంగా సమగ్ర శిక్షా ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కోసం రూ.10లక్షలు, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా రూ.20లక్షలు చెల్లించాలని కోరారు. అనంతరం వైరా మండల ఎస్ఎస్ఏ(సమగ్ర శిక్ష) ఉద్యోగుల సంఘం బాధ్యులు ఎమ్మెల్యే రాములునాయక్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ విద్యాశాఖలో సమగ్ర శిక్షా ఉద్యోగుల పాత్ర క్రియాశీలక పాత్ర ఉందని, ఖచ్చితంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం బాధ్యులు బి.ఏసుకృప, పోరళ్ళ రవి, జి.నాగేశ్వరరావు, వల్లంకొండ అజిత, బెల్లంకొండ ప్రేమలీల, జి.వసంత, పి.సైదమ్మ, ఇతర సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ని వీడిన వారిని రానీయం: రాములునాయక్

వైరా, ఏప్రిల్02,ప్రభాతవార్త:

వైరాలో బిఆర్ఎస్ పార్టీని కాదని పార్టీకి మోసం చేసి బయటకు వెళ్లిన వారిని ఇక మరల పార్టీలోకి రానీయమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ స్పష్టం చేశారు. వైరాలోని వాసవి కళ్యాణ మండపంలో 7వార్డుల మున్సిపాలిటీ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ కన్నతల్లి లాంటి పార్టీకి మోసం చేసి బయటకు వెళ్లిన వారిని తిరిగి మరల పార్టీలో చేర్చుకునే ముచ్చటే లేదని పేర్కొన్నారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటానని పార్టీకి ఎవరు ద్రోహం చేసినా సహించేది లేదని, నాకు తెలియకుండా ఎవరు ఇతర కార్యక్రమాలు చేపట్టవద్దని కార్యకర్తలను హెచ్చరించారు. అందరిని నేను గమనిస్తూ ఉన్నానని తెలిపారు. పార్టీలో ఉండి పార్టీకి నష్టం చేస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా మనం గెలిపించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను భారతదేశంలో అనేక ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు



జరుపుకుంటున్నామని తెలిపారు. ఇటువంటి సమ్మేళనం వలన ఆత్మీయ బంధాలు ఏర్పడతాయని, రాబోయే రోజుల్లో ఇటువంటి సమ్మేళనాలు ఇంకా ఉంటాయని అన్నారు. ఏ విషయమైనా నాతోనే సంప్రదించాలని అందరికి అందుబాటులో ఉంటానని నేను అందరి వాడనని పేర్కొన్నారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటానని తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ అభివృద్ధి బాగా జరిగిందని, రూ.30కోట్లతో అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. షాదీఖానా, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. అన్ని వార్డుల అభభివృద్ధి దిశగా ఉండాలనేది నా కోఓరిక అని తెలిపారు. అనంతరం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి పావని, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, 1వ వార్డు కౌన్సిలర్ మరికంటి డేడికుమారి, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ, కౌన్సిలర్లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, ధనేకుల వేణు, డాక్టర్ కోటయ్య, పవిత్రకుమారి, జిల్లా పార్టీ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మచ్చా బుజ్జి, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, హనుమంతరావు, తాటిపల్లి సురేష్, బీబా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా లయన్స్‌క్లబ్



వైరా, ఏప్రిల్02,ప్రభాతవార్త:

నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడంలో లయన్స్‌క్లబ్ అందుబాటులో ఉంటుందని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధుసూదనరావు తెలిపారు. పేదరికం చదువుకు ఆటంకం లేకుండా ఉండాలని అన్నారు. ఖానాపురం గ్రామానికి చెందిన పసుపులేటి రామకృష్ణ కామెర్ల వ్యాధితో ఇటీవల మరణించాడు. భార్య సారమ్మ, పిల్లలు నలుగురు, ఆడపిల్లలు, పిల్లలందరూ చిన్నవాళ్ళు, వీరిలో 3వ అమ్మాయికి అంధత్వం(రేచీకటి 100%) ఉంది. కటిక పేద వారు అని తెలుసుకొని ఖానాపురం స్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ చొరవతో పాఠశాల బృందం రూ.8వేలు, లయన్స్‌క్లబ్ వైరా వారు రూ.11వేలను మొత్తం రూ.19వేలను వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, చింతనిప్పు వెంకటయ్య, ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయులు షేక్ జరీనా, డి.రాము, కళాకారుడు గోవిందరావు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## వైరాలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి



వైరా, ఏప్రిల్02,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి.సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఆదినారాయణ, మరికంటి వాసు, పంది సైదులు, నర్సింహారావు, పర్సా రవి, చేబ్రోలు గోవిందరావు, మిద్దె సుబ్బారావు, తాతా ధర్మారావు, ఉయ్యూరు నాగేశ్వరరావు, పర్సా పిచ్చయ్య, గున్నాల సురేష్, పర్సా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కామేపల్లిలో ఎస్ఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో సోమవారం నుండి నిర్వహించనున్న 10వ,తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు.కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎంజేపల్లి ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.కామేపల్లి కేంద్రంలో 187, ఎంజెపల్లిలో 176విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.ప్రతి సెంటర్‌లో 8గదులు, 10మంది ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌ను నియమించడం జరిగింది.సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరగనున్నాయి.పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వేసవికాలం దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, విద్యుత్, వైద్య, మూత్రశాలల సదుపాయాలను ఏర్పాటు చేశారు.గతంలో 11 పరీక్షలు ఉండగా ఈ ఏడాది వాటిని 6 పరీక్షలకే ప్రభుత్వం కుదించింది.పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి.

### మంచినీటి పైపులైన్‌కు మరమ్మత్తులు

కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో త్రాగునీటి పైపులైన్‌కు ఆదివారం మరమ్మత్తు పనులను సర్పంచి జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన నిర్వహించారు.ఇంట్రా పైపులు పగిలిపోవడంతో ఇంటింటా నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.దీంతో సత్వరమే సర్పంచ్ స్పందించి మరమ్మత్తు పనులను నిర్వహించారు.నిలిచిపోయిన ఇంటింటా నీటి సరఫరాను పునరుద్దరించారు.వేసవిలో అందరికి త్రాగునీరుఅందించి ఆదుకోవడమే తమ లక్ష్యమని సర్పంచ్ లూసీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

### ఏరుగట్లలో పోషణ పక్వాడ్



పెనుబల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఐసిడిఎస్ లంకపల్లి సెక్టార్ పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో ఆదివారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరు ధాన్యాలు, తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఎక్కువ బరువు ఉన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, సర్పంచ్ లక్కినేని శ్యామలాదేవి, ఉప సర్పంచ్ నేతుల వెంకటేశ్వరరావు, సెక్రటరి పిట్టల ఆదినారాయణ, ఎఎన్ఎం ఎండి. ఇస్రత్ బేగం, ఏసిడిపిఓ మెహరున్నీసాబేగం, సూపర్‌వైజర్ లక్ష్మీకాంతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సుశీల, రాఘవమ్మ, ఆయాలు ప్రియాంక, కృష్ణవేణి, ఆశా కార్యకర్త గంగ తదితరులు పాల్గొన్నారు.

### అల్పాహారం వితరణ

వైరా, ఏప్రిల్02,ప్రభాతవార్త:



నవోదయ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్దిని, విద్యార్థులకు లయన్స్‌క్లబ్ వైరా చిన్నారులకు అల్పాహారాన్ని అందించింది. అల్పాహారాన్ని క్లబ్ అధ్యక్షులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు కారా, స్వీట్లు పంపిణీ చేశారు. చెరుకూరి శ్రీనివాస రావు పుట్టినరోజున అల్పాహారాన్ని అందించడం సంతోషదాయకమని, లయన్స్‌క్లబ్ కలకాలం ఇలాగే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని హెచ్ఎం నాగబత్తిన భాస్కర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, అబ్బూరి రమేస్, పాల్గొన్నారు.




# భద్రాద్రి ఏజెన్సీలో సేవ చేయటం నా పూర్వజన్మ సుకృతం

**-ఐటీసీ ఎంఎస్‌కే ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ**

భద్రాచలం ప్రభాతవార్త:

పవిత్ర పుణ్యక్షేత్రం అందులో పూర్తి ఏజెన్సీ భద్రాచలం ప్రాంతంలో పనిచేయటం నా పూర్వజన్మ సుకృతం అని ఐటీసీ ఎంఎస్‌కే ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ అన్నారు. ఉన్నత చదువులకు వెళ్తున్న కృష్ణను ఆదివారం భద్రాచలం సుభాష్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉషారాణి అధ్యక్షతన ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సభలో ప్రధానోపాధ్యాయిని ఉషారాణి మాట్లాడుతూ.. తమ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాల ఏర్పాటు ఐటీసీ ఎమ్మెస్కే ఇచ్చిన సహాయ సహకారాలకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన సభలో ఐటీసీ చీఫ్ మేనేజర్ చెంగల్‌రావు మాట్లాడుతూ.. కృష్ణ తమ సంస్థలో అంకితభావంతో పనిచేసే ఉద్యోగుల్లో కృష్ణ



ఒకరని, వారు ఉన్నత చదువుల పూర్తి చేసుకొని తిరిగి మళ్లీ ఐటీసీలోనే వారి సేవలను కొనసాగించే విధంగా కృషి చేయాలని కృష్ణను కోరారు. సమావేశంలో ఎంఎస్‌కే మేనేజర్ జయప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఎమ్మెస్కే నిర్వహించేలో ప్రతి ప్రాజెక్టులోను తనకు సహాయ సహకారాలు అందించిన కృష్ణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన బండారుగూడెం సర్పంచ్ కాటిబోయిన చిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గోదావరి వరదల్లో ఈ పాఠశాల చాలా దెబ్బతిన్నదని దీనికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుంజ నాగేశ్వరరావు, ప్రధానో పాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఏవి సీతారాం, వంశీ మోహన్, రవి, సుభాష్ నగర్ ఎస్ఎంసీ సభ్యులు నూక రత్నం, కోమల, శోభ సఫియా, వాలంటీర్ దుర్గా, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం అన్నదానానికి స్పందన



చర్ల ప్రభాతవార్త:

మీమున్నాం కమిటీ ఆధ్వర్యంల ప్రతి ఆదివారం జరిగే అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంది. ఛత్తీస్‌గఢ్ నుండి వారపు సంతకు వచ్చే ఆదివాసీల కోసం నిర్వహించే ఈ అన్నదానానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని ఉచిత భోజనాన్ని స్వీకరించారు. కరోనా తర్వాత



రెండవ సారి ప్రారంభించిన దాతలు విరివిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన అన్నాదానానికి చర్లలో 1985-96లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థుల సహకారం అందించారు. సుమారు 250 మంది ఆదివాసీలు అన్నదానాన్ని స్వీకరించారు. అనంతరం వాల్ ఆఫ్ కైండ్ నెస్ కార్యక్రమంలో భాగంగా దాతల నుండి వచ్చిన దుస్తులను 200 మందికి అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నీలి ప్రకాష్, దొడ్డి రమణారావు, మర్ల ప్రసాద్, మర్ల రాజా, సొల్లంగి నాగేశ్వరరావు, కొమరవరపు రవి, సాయి, భద్రం, ఉమ్మలేటి మల్లికార్జునరావు, దొడ్డా ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చిగూడెం గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో ఉన్న క్రీడామైదానంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ పోటీలను లచ్చిగూడెం ఫ్రెండ్స్ యూత్, టోర్నీ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు లచ్చిగూడెం ఎంప్లాయిస్ యూనియన్ ఆర్థిక సహాయాన్ని అందించి బహుమతుల ప్రధానం చేయనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ యొక్క టోర్నమెంట్ పోటీలు డ్రా పద్ధతిలో కాకుండా లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని క్రీడాకారులు తమ టీం వివరాలు టోర్నమెంట్ నిర్వాహకులైన లచ్చిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఇర్పా చంటి 9502598061, పీ.రమేష్ 6304484229 నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా వారు తెలిపారు. మొదటి బహుమతి రూ.25వేల షీల్డ్, రెండవ బహుమతి రూ.15వేల షీల్డ్, మూడవ బహుమతి రూ.5వేల షీల్డ్, 4వ బహుమతి రూ.3వేలు షీల్డ్‌లను లచ్చిగూడెం ఎంప్లాయిస్ యూనియన్ ఆర్థిక సహాయంతో అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా సోందె చంచయ్య, పాయం బాబూరావు, పాయం శ్రీను, పెనుబల్లి రవి, పీ.సందీప్, సర్పంచ్ ఇర్పా చంటి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మృతిచెందిన పశువులకు నష్టపరిహారం అందించాలి

**-సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

**-జిన్నెగట్ట గ్రామంలో కడుపు ఉబ్బి మూడు పశువులు మృతి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామపంచాయతీలో ఉన్న జిన్నెగట్ట గ్రామంలో కడుపు ఉబ్బు వాపులు వచ్చి మూడు పశువులు మృతిచెందాయని, పశువుల మృతితో ఆర్థికంగా నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిన్నెగట్ట గ్రామంలోని రైతులు అపకా లక్ష్మయ్య, అపకా తిరుపతిరావు, సోందె చిలకమ్మలకు చెందిన మూడు పశువులు కడుపు ఉబ్బు వాపు వచ్చి మృతిచెందడంతో ఆయన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. పశువులకు వస్తున్న కడుపు ఉబ్బరం వ్యాధి నుండి పశువులను రక్షించాలని పశువైద్యాధికారులు పశువులకు మెరుగైన వైద్యం అందించి పశువులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. కడుపు ఉబ్బు వాపు వచ్చి జిన్నెగట్ట గ్రామంలో ఒక ఆవు, రెండు ఆవుదూడలు మృత్యువాత పడ్డాయని, దీంతో ఆ పశువులను పెంచుతున్న రైతులు ఆర్థికంగా నష్టపోయారని ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు అపకా రంగయ్య, కొర్సా వీరస్వామి, అపకా తిరుపతిరావు, సోందె చిలకమ్మ, అపకా లక్ష్మయ్య, భద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘననివాళి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ వర్ధంతి వారోత్సవాలు తెలంగాణ వ్యాప్తంగా జరుపుకున్నారు. భద్రాచలంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిబిఏ పాషా, గంద్రకోటి రవి పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

సారపాక, ప్రభాతవార్త:



స్థానిక ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా, భద్రాచలం మహిళా సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని శ్రీ సత్యసాయి మోడల్ హై స్కూల్ నందు మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి పాల్గొని, రోటరీ క్లబ్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటివరకు ఎనిమిది మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసిందని, 9వ మెడికల్ క్యాంపు ప్రత్యేకంగా మహిళలకు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తదుపరి వైద్య శిబిరంలో భద్రాచలం మండలంలోని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్పందన(జీవన్ హాస్పటల్), డాక్టర్ శ్రీకాంతి(సురక్ష హాస్పిటల్), బంజర పిహెచ్సి డాక్టర్ సాహితీ, ఐటీసీ డిస్పెన్సరీ వైద్యులు డాక్టర్ అమృత సింధు తదితరులు పాల్గొని మహిళలకు పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారపాక గాంధీనగర్ పరిసర ప్రాంతల నుండి దాదాపు 500 మంది మహిళలు విచ్చేసి లబ్ధిపొందారు. ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు సూర్యభాస్కర్‌రావు, రోటరీ కార్యదర్శి డాక్టర్ విజయ్‌కుమార్, శ్యామ్‌కిరణ్, చెంగల్‌రావు, పూర్వ రోటరీ కార్యదర్శి షేక్‌బాషా, కిషోర్ కుమార్, సాయిరాం, మరదన శ్రీనివాస్, చాంద్ బాషా, గిరీష్, భద్రాచలం మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ సునీత మొహంతి, కార్యదర్శి రష్మీ శ్రీధర్, లక్ష్మీ రాంబాబు, పుష్ప భాస్కర్, గాయత్రి, లావణ్య, ఐటీసీ గుత్తేదారులు దుర్గాప్రసాద్, బసప్ప రమేష్, ప్రసాద్, దిలీప్, యాసోబు, సుధాకర్‌రెడ్డి, రోట్రాక్ట్ సభ్యులు సంతియ, ఖాదర్ వలీ, శబరిష్, గాయత్రి, చైతన్య, పీహెచ్‌సీ సిబ్బంది, ఐటీసీ డిస్పెన్సరీ సిబ్బంది, శ్రీ సత్యసాయి మోడల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరె సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడికి సీతక్క పరామర్శ

ప్రభాతవార్త



ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించారు. స్వయంగా తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. త్వరలోనే తన ఆరోగ్య పరిస్థితి కుదుట పడుతుందని ధైర్యంగా ఉండాలని ఆమె మనోధైర్యం కల్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి పది పరీక్షలు-అమలులో ఐదు నిమిషాల నిబంధన

మధిర,ఏప్రిల్2ప్రభాతవార్త

నేటి నుండి ప్రారంభం కానున్న పదోవతరగతి పరిక్షలకు సంబంధించి విద్యార్థులు పరిక్షల నిర్వహణ సమయానికంటే అరగంట ముందే సెంటర్‌లకు చేరుకోవాలని మధిర,ఎర్రుపాలెం,మండలాల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్ తెలిపారు. పరిక్షలకు సంబందించి మధిర,ఎర్రుపాలెం మండలాలలో ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్ధి పరిక్ష హాలుకు గంట ముందు నుండి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరిక్ష ప్రారంభమైన తరువాత ఐదు నిమిషాల వరకు విద్యార్ధులను అనుమతించడం జరుగుతుందని ఈవిషయాన్ని గుర్తుంచుకుని విద్యార్థులు పరిక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. అలాగే ప్రతి కేంద్రం వద్ద 144వ సెక్షన్‌ను అమలుచేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా అన్ని సెంటర్లలలో



నిబంధనల మేరకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సానిటేషన్‌తో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, పరిక్షా గదులలో విద్యుత్‌సౌకర్యం, అత్యవసర వైద్యసేవలను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. మధిర మండలంలో ఐదు సెంటర్లు, ఎర్రుపాలెం మండలంలో 3సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. మధిరలో తెలుగుమీడియం 290మంది, ఇంగ్లీష్‌మీడియం 747 మంది విద్యార్ధులు (1037)మంది విద్యార్ధులు పరిక్షలకు హాజరవుతుండగా, పట్టణంలోని టివిఎం, సిపిఎస్,బాలికల ఉన్నతపాఠశాల, హరిజనవాడ ఉన్నతపాఠశాల, సిరిపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, ఎర్రుపాలెం మండలంలో తెలుగుమీడియం 175మంది ఇంగ్లీష్‌మీడియం నుండి 340మంది(515మంది) విద్యార్ధులు పరిక్షకు హాజరవుతున్నారని, ఎర్రుపాలెం జడ్పీహైస్కూల్, ఎర్రుపాలెంలోని సోషల్‌వెల్ఫేర్ పాఠశాల ,బనిగండ్లపాడు ఎస్ఆర్ఆర్ఎం జిహెచ్ఎం పాఠశాలలో సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

హాల్‌టిక్కెట్‌తో ఉచిత ప్రయాణం : పదోవతరగతి పరిక్షలకు హాజరయ్యే గ్రామీణప్రాంతాల విద్యార్ధులకు ఆర్టీసి బస్‌సర్వీస్‌లను ఏర్పాటుచేయడం జరిగిందని డిఎం దేవదానం తెలిపారు. విద్యార్ధులు తమ హాల్‌టిక్కెట్లను చూపి ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు.

# ఎకరాకు రూ.30వేల పంటనష్టం అందించాలి

### -వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కాంగ్రెస్‌నాయకులు

మధిర,ఏప్రిల్2ప్రభాతవార్త



అకాలవర్షాలు అన్నదాతను మరోమారు ఆందోళనలకు గురిచేసాయని, పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం గరిష్టంగా రూ. 30వేలు ఎకరాకు పంటనష్టాన్ని అందించాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్‌చేసింది. ఆదివారం మధిర మండలంలో శనివారం మరోమారు కురిసిన అకాలవర్షం గాలిదుమారం బీభత్సంతో జరిగిన పంటనష్టం పరిస్థితులను క్షేత్రస్ధాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్‌మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం కురిసిన అకాలవర్షాలు సబ్‌డివిజన్‌లోని మొక్కజొన్న రైతుకు తీవ్రనష్టాన్ని కలిగించిందని, ఆవిడత మిగిలిన అరకొర మొక్కజొన్న పంటకూడా శనివారం కురిసిన వర్షానికి, గాలిదుమా రానికి పూర్తిగా పనికిరాకుండా పోయిందని అన్నారు. రైతన్నలు ఎకరాకు రూ. 30వేలనుండి 40వేలవరకు పంటలకోసం పెట్టుబడిపెట్టారని, అకాలవర్షాలు రైతన్నలకు శాపంగా మారాయని, వ్యవసాయాన్నే నమ్ముకుని జీవనం సాగిస్తున్న మధిర డివిజన్‌పరిధిలోని ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా రూ.10వేల సహాయాన్ని రూ.30వేలకు పెంచి ఈప్రాంతంలోని రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్‌చేసారు. సిద్దినేనిగూడెం సర్పంచ్ పులిబండ్లచిట్టిబాబుతో పాటు రైతులు, కిసాన్‌ఖేత్ నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం

- యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారు.... - వచ్చే ఎన్నికల్లో మధిర అసెంబ్లీపై గులాబీ జెండా ఎగురవేస్తాం...









ఎర్రుపాలెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరుతున్నాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్దసారధి రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్, జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతుబంధు సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. ఆదివారం జమలాపుంర గ్రామంలో జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని యావత్ దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఎర్రుపాలెం మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర అసెంబ్లీపై కూడా గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని స్పష్టం చేశ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొమ్మెల రామ్మూర్తి, జిల్లా నాయకులు చావా రామకృష్ణ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీపీ శిరీష, మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిత్తార్ నాగేశ్వరరావు, మండల టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, సొసైటీ అధ్యక్షులు మూల్పు రి శ్రీనివాసరావు, కుడుములు మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు రామకోటయ్య, సంక్రాంతి కృష్ణారావు, సద్గురుత్తి కిషోర్‌బాబు, షేక్ కత్తులు మూల్పురి శైలజ, అప్పమ్మ, పొట్టపింజర నర్సింహాం, సర్పంచులు మూల్పురి స్వప్న, చెన్నంరాజు, పురుషోత్తం, రాజు, మొగిలి అప్పారావు, కొమ్మూరి గోపాలరావు, కోట శ్రీనివాసరావు, జంగా పుల్లారెడ్డి, కత్తి మోహన్‌రావు, ఇనపనూరు శివాజీ, ఎర్రమల రేణుక, కొండేపాటి బత్తుల పుల్లారావు, బెజ్జం నాగమల్లేశ్వరరావు, బుడిగల్లి ప్రకాష్, గారపాటి కృష్ణ, నాగిరెడ్డి, వెంకయ్య, సాంబశివరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## హాథ్ సే హాథ్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి వరం

- తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి

తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త



హాథ్ సే హాథ్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి వరం అని తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు చేరువవుతున్నారని రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియోజకవర్గ ఇంఛార్జి సంభాని చంద్రశేఖర్ సూచనల మేరకు చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి మద్దతు లభిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి ప్రజలను మోసం చేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తల్లాడ పట్టణంలో కూడా ప్రజలకు కావాల్సిన మౌళిక వసతులపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్దమవుతున్నామని దీనికి ప్రజలు సంపూర్ణ మద్ధతు ప్రకటించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త



మండల పరిధిలోని అంజనాపురం ఫీడర్‌లో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా అంజనాపురం, తెలగవరం, బిల్లుపాడు, జగన్నాథపురం, కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం, గాంధీనగర్ తండా గ్రామాలలో నేడు ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు తల్లాడ విద్యుత్ శాఖ ఎఈఈ రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

- పండితాపురంలో మరల ఘర్షణలు చోటు చేసుకుంటే సహించం
- ప్రశాంత వాతావరణంకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- ఖమ్మం రూరల్ ఏసీపీ జి.బసవరెడ్డి



కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని ఖమ్మం రూరల్ ఏసీపీ జి.బసవరెడ్డి హెచ్చరించారు. పండితాపురం గ్రామంలో శ్రీరామనవమి పర్వదినం నాడు ఊరేగింపులో ఇరువర్గాలు ఘర్షణకు పాల్పడటంతో ఆదివారం కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రశాంత వాతావరణంకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మరలా పండితాపురంలో ఘర్షణ, దాడులకు పాల్పడితే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని, బైండోవర్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఏసీపీ కోరారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, కారేపల్లి ఎస్సై పి.రామారావు, పోలీస్ సిబ్బంది, పండితాపురం గ్రామానికి చెందిన ఇరు వర్గాల వారు పాల్గొన్నారు.




# 11వ వేతన సవరణ త్వరగా పూర్తి చేయాలి

**- లేకుంటే బొగ్గు పరిశ్రమల్లో ఆందోళన ఉదృతం చేస్తాం : బీఎంఎస్ ఇంచార్జి లక్ష్మారెడ్డి**

*కొత్తగూడెం, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:*

జేబీసీసీఐ 8వ సమావేశంలో బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు జేబీసీసీఐ 11వ వేజ్‌బోర్డులో 19 శాతం ఎంజీబీ మాత్రమే అంగీకారం కుదిరింది. మిగిలిన అన్ని అంశాలపై యాజమాన్యం త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకోవాలి. మార్చి 2023 ముగింపు నాటికి బీఎంఎస్ యూనియన్ వేజ్ బోర్డు సమావేశ ఏర్పాటు కోసం తీవ్రంగా ప్రయత్నించింది. కానీ కోల్ ఇండియా మేనేజ్‌మెంట్‌లోని కొంత మంది ఉన్నతాధికారులు వారు నిర్దేశించుకున్న సంస్థకు సహాయం చేయడానికి ఫిబ్రవరి 10, 2023న కోల్‌కత్తా హైకోర్టు తీర్పు తర్వాత కూడా వేజ్‌బోర్డు జేబీసీసీఐ 9వ సమావేశాన్ని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారు. ఇంకా వేజ్‌బోర్డు ఆలవెన్సులు, ఇతర అనేక సమస్యలు పైన చర్చించబడలేదు. అంగీకరించబడలేదు. త్వరలో జేబీసీసీఐ 11వ వేజ్‌బోర్డు సమావేశంలో అన్ని సంఘాల సమన్వయంతో 11వ వేతన సవరణ ఒప్పందాన్ని సంపూర్ణంగా ఖరారు చేసి ఆ తర్వాతే మంత్రిత్వశాఖ ఆమోదానికి పంపాలని బీఎంఎస్ ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉండగా కొన్ని ఆ న్లైన్, సోషల్ మీడియా గ్రూపులను నడుపుతున్న కొంత మంది అజ్ఞానులు, స్వార్థపరులు అని పిలువబడే కోలిండియాలోని జర్నలిస్టులు 19 శాతం ఎంజీబీ ఇంకా అమలు చేయలేదని బీఎంఎస్, బొగ్గు పరిశ్రమ ఇంచార్జిలపై తప్పుడు ప్రచారం చేస్తూ బొగ్గు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారు. వేతన పరిష్కారంలో మిగిలిన ఇతర అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం లేనప్పటికీ అన్ని అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం పంపబడుతుంది. ఇంతకు ముందు జరిగిన వేతన సవరణ ఒప్పందంలోనూ అదే జరిగింది. ఇది కూడా కార్మికులందరూ గమనించాలి. బీఎంఎస్ త్వరలో వేజ్‌బోర్డు జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందం 9వ సమావేశాన్ని నిర్వహించేందుకు ప్రయత్నిసోనతంది. వేజ్‌బోర్డు సమావేశంలో బీఎంఎస్, ఇతర కార్మిక సేంఘాలు సమన్వయం చేసి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని త్వరలో వేజ్ సెటిల్‌మెంట్‌ను ఖరారు చేసేలా కోలిండియా మేనేజ్‌మెంట్‌పై ఒత్తిడి తెస్తుంది. యాజమాన్యం మొండి విధానం అవలంభిస్తే బొగ్గు పరిశ్రమల్లో ఉద్యమం వేగంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ వివరాలన్నింటినీ జేబీసీసీఐ మెంబర్, బీఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్ వెల్లడించారు.



## దేశప్రజలను ద్రోహం చేస్తున్న బీజేపీని గద్దె దించాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*జూలూరుపాడు, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:*



దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి దేశ ప్రజలను ద్రోహం చేస్తున్న బీజేపీని గద్దె దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. ఎనిననకల హామీలు అమలు చేసి కేసీఆర్ తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని హితవు పలికారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... పాలకులను ప్రశ్నించేందుకు ఈ నెల 14 నుంచి సీపీఐ ప్రజా చైతన్య యాత్రలు జరగనున్నాయని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణఆమే ఆదుకోవాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, మిర్చి, ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఒక్కో రైతు ఎకరానికి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయాడని, తక్షనమే ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి నష్టాన్ని అంచనా వేయించి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరేంద్రకుమార్, నాగుల్‌మీరా, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, మధు, ఎల్లంకి మధు తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారించాలి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సీబీఐతో విచారించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వాస్త అవాస్తవాలను నిగ్గుతేల్చాలని, మూడు సంవత్సరాల నుంచి జరిగిన అభివృద్ధి పనులు, ఇతర కోట్లాది రూపాయల ఖర్చులపై కమీషన్లపై విచారించాలని, రూ.150 కోట్ల అభివృదినద పనులను 36 వార్డులక సమానంగా కేటాయించాలని అన్నారు. కూలీలైన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని పై విషయాలను ప్రస్తావించారు. హరితహారం మొక్కలు కొనుగోలు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, వెహికిల్ కొనుగోలు, వివిధ రకాల రిపేర్లు, కిన్నెరసాని పైన్‌లైన్ల రిపేర్లు, డీజిల్ కొనుగోళ్లు, క్రికెట్ మ్యాచ్‌లు, బతుకమ్మ ఇతర పండుగలకు కోట్లాది రూపాయలు కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరారు. జమలయ్య, బుచ్చి రాములు, రవీందర్, గడ్డం రాజయ్య, ఖాదర్, సత్యనారాయణ, శంకర్, మోహన్, రఘు, నారాయణలు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా హాకీని ఆదరించాలి: కాపు సీతాలక్ష్మీ

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:*



జాతీయ క్రీడ హాకీని అందరూ ఆదరించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. కొత్తగూడెంలోని యువతను క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు, వారికి క్రీడా సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. రాజీవ్‌పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ కోర్టులో జిల్లా హాకీ అసోసియేసన్ ఆధ్వర్యంలో జిల్లా హాకీ లీగ్ పోటీలు ప్రారంభం సందర్భంగా మాట్లాడారు. యువతను క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు అన్ని విధాలా తాము సిద్దంగా ఉన్నామని అన్నారు. ఇందుకుగాను ప్రగతిమైదానంలో రూ.40 లక్షల వ్యయంతో ఫుట్‌బాల్, సుమారు రూ.30 లక్షల వ్యయంతో బాస్కెట్‌బాల్ కోర్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ కార్యదర్శి భట్టు ప్రేంకుమార్, కోచ్ ఇమాంలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో పాత పెన్షన్ సాధన ర్యాలీ

*పాల్వంచ, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:*

పెన్షన్ ఉద్యోగుల రాజ్యాంగ హక్కు అది సాధించే వరకు పోరాటం ఆగదని టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... గతంలో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన పోరాటం ఫలితంగా సీపీఎస్ ఉద్యోగులకు గ్యాట్రుటీ, ఫ్యామిలీ పెన్షన్ వచ్చాయని, రాబోయే సాధారణ ఎన్నికల్లోపు సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాజశేఖర్, నాగు నాయక్, పూర్ణ, సురేష్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, రామకృష్ణ, రమణ, ప్రభాకర్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.




## ఈ నెల 14 నుంచి మే 14 వరకు జిల్లాలో ప్రజా చైతన్య యాత్ర

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*సుజాతనగర్, ఏప్రిల్ 2 -ప్రభాతవార్త:*



ఈ నెల 14వ తేదీ నుంచి మే 14వ తేదీ వరకు జిల్లాలో ప్రజా చైతన్య యాత్రను చేపట్టామని, యాత్ర విజయవంతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం సుజాతనగర్‌లో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశభక్తి పేరుతో గద్దె ఎక్కిన బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతుందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధివిధానాలను ఎండగట్టడం కోసం ఈ నెల 14 నుంచి ప్రజా చైతన్య యాత్ర జరుపుతున్నామని, ప్రతీ ఇంటికి బీజేపీ అనుసరిస్తున్న విధివిధానాలను సీపీఐ తీసుకెళ్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని, ఇంటి నిర్మాణం కోసం వెంటనే మూడు లక్షలు రూపాయలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, వేల్పుల భాస్కర్, కొమారి కృష్ణ, వీర్ల మల్లేష్, భాగం కృష్ణ, వీర్ల దుర్గాప్రసాద్, కున్సోత్ శంకర్, భూక్యా తేజ, దొడ్డ వెంకన్న, దొంతుల రాజా, ఆకుల వెంకన్న, కున్సోత్ శంకర్, భూక్యా తేజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్క శరత్ బాబు

*టేకుమట్ల, ఏ ప్రిల్ 02, ప్రభాతవార్త*

సమాచార హక్కు చట్టం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామకృపూర్ (టి) గ్రామానికి చెందిన మార ్క శరత్ బాబును నియమించినట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర గౌడ్ ప్రతిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరగౌడ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతం చేయడంలో ఉద్యమకారుడుగా పని చేస్తూ, 2020లో టేకుమట్ల మండల గౌరవ అధ్యక్షుడిగా పని చేసినారు అని ఆయన అన్నారు. అనంతరం శరత్ బాబు మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు జిల్లా ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎటువంటి ఛాలెంజ్‌కైనా సిద్ధమే

- కార్యకర్తలే నా బలం... ప్రజలే నా బలగం
- రుద్రంపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**చుంచుపల్లి, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎటువంటి ఛాలెంజ్‌కైనా నేను సిద్ధమేనని, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఉండి కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం రుద్రంపూర్ సంతగ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో దేశంలో బీఆర్ఎస్ చక్రం తిప్పడం ఖాయమని, అంగరంగ వైభవంగా అట్టహాసంగా రుద్రంపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయసమ్మేళనం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోరాటాలతో, రాజకీయాల్లోకి వచ్చానని, ఎవరికి తీసిపోని విదంగా ఉద్యమాలు చేసి ప్రజా సమస్యలను తీర్చిన వాడినని, 3 వేల కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. అభివృద్ధిలో మనల్ని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు మన అభివృద్ధి కనపడాలన్నదే నా సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఉమర్, కాసుల వెంకట్, ఎంఎ రజాక్, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, ఎంపీటీసీలు ఇళ్ల పరమేష్, అచ్చానాగమణి, ఆర్తీ మక్కడ్, భూక్యా రుక్మిణి, సర్పంచ్‌లు పొడియం సుజాత, రాందాస్, మాలోత్ కళావతి, మోతి, జగదాంబ, మంజుల, కళావతి, ఉప సర్పంచ్‌లు షాహినా, రవి, కట్టా సంతోష్, శ్రీను, పల్లపు వెంకటేష్, దిశ కమిటీ మెంబర్ పరంజ్యోతిరావు, సంకుబాపన అనుదీప్, కరుణాకర్, దామోదర్ యాదవ్, నిమ్మల సాగర్, ముత్యాల ప్రవీణ్, కాపు కృష్ణ, మురాద్‌భాయ్, బీమా శ్రీధర్, రావి రాంబాబు, అజీజ్‌ఖాన్, అచ్చా నాగరాజు, కన్నీ, బాచీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

**చుంచుపల్లి, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్రపటానికి ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేకర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. సీతారాములు, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సీనియర్ సహాయకులు జానీపాషా, జూనియర్ సహాయకులు ఎస్‌కే రఫీ, కృష్ణవేణి, పావని, ఆనంద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా 16 రోజుల పండుగ

**పాల్వంచ, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**



శ్రీనివాసకాలనీలోని శ్రీనివాసగిరి గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయంలో వైభవంగా 16 రోజుల పండుగను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 5 వేల మందికి అన్నదానం చేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ పూజారులు తోలేటి నగేష్‌కుమార్ శర్మ, ఆరుట్ల ఫణిరాజా చార్యులు ఆధ్వర్యంలో సేఆ్వమివారి ఉత్సవ మూర్తులకు నిత్య పూజలు, అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి, అర్చనలు వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఊకెభద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, కందుకూరి రాము, ధర్మపురి రాము, కందమళ్ల వెంకటరెడినడ, వంటెద్దు నర్సి రెడినడ, మహేందర్ కృష్ణ, బండి వెంకటేశ్వర్లు, మేదరమెట్ల శ్రీనివాస్, చనమోలు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఛలో ఢీల్లీని జయప్రదం చేయండి

**జూలూరుపాడు, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**



ఈ నెల 5వ తేదీన చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వి.చందర్ అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు వ్యవసాయ కార్మిక విధానాలను నిరిసస్తూ దేశవ్యాప్తంగా ఐదు లక్షల మంది రైతు కార్మికులతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలిన ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వినోభానగర్ గ్రామాలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో జరిగే ధర్నాకు డీవైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, బీజేపీ రైతు కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని, లేనియెడల కార్మిక వర్గం మరింత చైతన్యంతో బీజేపీ పాలన మెడలను వంచాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో కొద్దిమంది కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపదని వనరులను కట్టబెడుతుందని, ఈ చర్యల ఫలితంగా ప్రజల మధ్య అంతరాలు తీవ్రంగా పెరిగి ప్రజలు మరిన్ని సమస్యల్లోకి నెట్టబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి లక్షల సంఖ్యలో హాజరైజయప్రదం చేయాలని కోరారు. బి.అభిమిత్ర, జర్పుల మోతిలాల్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఫార్మాసిస్టు గ్రేడ్ డీ పోస్టుల భర్తీకి రాతపరీక్ష

**కొత్తగూడెం, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ఫార్మాసిస్టు టీఅండ్ఎస్ గ్రేడ్ డీ పోస్టులను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. 5 పోస్టులకు గాను 86 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేశారు. 81మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను జీఎం పర్సనల్ బసవయ్య, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, డీజీఎం విజిలెన్స్ వీఎన్‌వీఎస్ఆర్ శాస్త్రీలు పర్యవేక్షించారు. ఫలితాలను సింగరేని వెబ్‌సైట్‌లో, ఆదివారం సాయంత్రం హెడ్డాఫీస్ ప్రధాన గేట్ వద్ద నోటీస్ బోర్డులో తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పరిశీలనలో డీజీఎం పర్సనల్‌లు వేణుగోపాల్, ప్రిన్సిపాల్ శారద, డిప్యూటీ మేనేజర్ చంద్రశేఖర్, ఎస్ఎస్‌వో జాకీర్ హుస్సేన్, సీనియర్ పీవోలు పాల్గొన్నారు.




## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామాల మధ్య వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో ఆదివారం అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ



ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయింది. తమను చల్లంగా చూడమ్మ అంటూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదే విధంగా పెద్దమ్మతల్లిని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేశారు. ప్రత్యేక గోత్రనామార్చన పూజలు చేశారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**

ఈ నెల 3వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేయాలని, ఉదయం 10.30 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.



## నష్టపోయిన పంటల వివరాలను అధికారులు వెంటనే సర్వే చేసి రైతులను ఆదుకోవాలి: కొత్వాల

**పాల్వంచ, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల వల్ల పాల్వంచ మండలంలోని పలు గ్రామాల్లో రైతుల పంటలు దెబ్బతిన్నాయని, వ్యవసాయ అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి పాడైన పంటలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం కొత్వాలతో పాటు ప్రజా ప్రతినిధులు, రైతులు పర్యటించి వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నాగారం, సంగం, నారాయణరావుపేట తదితర ప్రాంతాల్లో రైతులతో కలిసి పాడైన మిర్చి, వరి పంటలను పరిశీలించారు. పెద్దమ్మతల్లి ఆలయ డైరెక్టర్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, అప్పోజు సత్యనారాయణ, దంతెలబోర రాజు, ఆవుల రామారావు, భగవాన్, భోజ్యాతండా శ్రీను, ఆవుల వెంకన్న, వీరయ్యలు పాల్గొన్నారు.

# సగం సమ్మేళనం

- సమ్మేళన సగంలోనే విందు భోజనానికి వెళ్లిన కార్యకర్తలు
- ముఖ్య నాయకులను వెక్కిరిస్తున్న ఖాళీ కుర్చీలు
- అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మెచ్చ




**చంద్రుగొండ, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశం సగంలోనే విందు భోజనాలకు వెళ్లడం.. ముఖ్య నాయకులు మాట్లాడుతుండగానే కార్యకర్తలు వెళ్లిపోవడం... సమావేశంలో ఖాళీ కుర్చీలు




ఎక్కిరించడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేయడం... బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సగానికే పరిమితి అయినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న దానిలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామం లక్ష్మి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశం ఆదివారం పార్టీ నాయకులు హంగు ఆర్భాటంతో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తాజా మాజీ మంత్రివర్యుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వరకు పాల్గొన్నట్లు నాయకులు ప్రచారం చేసినా ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎంపీ నామా నాగేశ్వర రావుతో పాటు డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన సమావేశం ముఖ్య ఉద్దేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసుకొని బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో ఎంత మేరకు వెళ్లింది.. వాటి పలితాలు చేయాల్సిన అభివృద్ధిపై సమీక్ష నిర్వహించడం. ఈసమావేశానికి వచ్చిన అందరికీ విందు భోజనం ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలోనే ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన ముఖ్య అతిథి నామా నాగేశ్వరరావు, నాగభూషణంకు పూలబొకే ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమావేశంలో నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... అందరం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలి... ఇక్కడ నామా కానీ మెచ్చ కానీ కాదు... అందరం కలిసి వనిచేయండవే ఆత్మీయ సమ్మేళనం అంటూ తెలిపారు. గత 9 సంవత్సరాల క్రితం తెలంగాణ పరిస్థితి ఏంటి.. ప్రస్తుతం ఎలా ఉందో ప్రజలం ద ం గా చూనానతనే ఉన్నార న్నారు. 24 గంటల విద్యుత్ రైతులకు రైతుబంధు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌తో పాటు రైతుబీమా, ప్రజలకు ఇంటింటికీ నల్లా ఇచ్చి తాగునీరు అందించిన చరిత్ర ఒక్క కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లో గెలిపించి మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించే బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. మరో రెండు కార్యక్రమాలు ఉన్నందున నేను మధ్యలోనే వెళ్తున్నట్లు మాట్లాడిన నామా నాగేశ్వరరావు అప్పటి వరకు మంచి జోష్‌లో ఉన్న కార్యకర్తలు నామా సమావేశం నుంచి వెళ్లిన వెంటనే ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వారికి ఏర్పాటు చేసిన



విందు భోజనానికి ముఖ్య అతిథిగా మరో నాయకుడు మాట్లాడుతుండగానే విందుకోసం క్యూ కట్టడంతో ఖాళీ కుర్చీలు ముఖ్య నాయకులకు దర్శనమిచ్చాయి. విందు భోజనం ఆరగించిన కార్యకర్తలు ఎమ్మెల్యే మెచ్చ ప్రసంగం వినకుండానే ఇంటిదారి పట్టారు. ఆత్మీయ సమ్మేళనానికి అర్థం లేకుండా పోయినట్లు అధికార పార్టీ నాయకులే చర్చించు కోవడం గమనార్హం. ఏది ఏమైనా ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళన సమావేశం ఫెయిల్యూర్ అయిందని చెప్పవచ్చును. మరో ఎనిమిది నెలల్లో ఎన్నికలు సమీపించడంతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, మండల గ్రామస్థాయిలో ఆత్మీయ సమ్మేళనం సమావేశంలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టాలని కేసీఆర్ నెత్తినోరు కొట్టుకుంటున్న నేను ఇంతే అన్నట్లుగా మన ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తుంది. చూడాలా మరి మరో నాలుగు మండలాల్లో జరిగే ఆత్మీయ సమ్మేళనంలోనైనా సరి చేసుకుంటారా లేక చేతులెత్తేస్తారా వేచి చూడాలా మరి. ఇప్పటికైనా ఎమ్మెల్యే మండలంపై దృష్టిసారించి పార్టీ నాయకులను క్రమశిక్షణ చర్యలు చేపట్టి పార్టీ బలోపేతం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని పార్టీ సీనియర్ నాయకులు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పైడి వెంకటేశ్వర్లు, దొడ్డాకుల రాజేష్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారా వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డిపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు, చంద్రుగొండ మండల ప్రధాన కార్యదర్శి ఉపతల ఏడుకొండలు, బీఆర్ఎస్ నాయకులు మేడ మోహన్‌రావు, వెంకటనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, పవన్‌కుమార్, రసూల్, లింగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి**

**పినపాక ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చైతన్య యాత్ర ప్రారంభిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. ఏడూళ్ళ బయ్యారం ఎక్స్‌రోడ్‌లో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా ఉపయోగ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తుందని తద్వారా ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు. మరోవైపు నిత్యావసర ధరలు పేద మధ్య తరగతి ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి అన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్రను ఏప్రిల్ 14వ తేదీ నుంచి చర్ల మండలం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ యాత్ర ఏప్రిల్ 15 వరకు సారపాక చేరుకుంటుందని తెలిపారు. 15, 16, 17వ తేదీలలో ప్రజా చైతన్య యాత్ర పినపాక నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యాత్రలో భాగంగా ఏప్రిల్ 16న మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహరాచారి, పత్తిపాటి నాగేశ్వరరావు, మండల సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సమాజ స్థాపనకు తన ప్రాణాలను పణంగా పెట్టిన

# వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**-డిడి రమాదేవి**



**భద్రాచలం, ప్రభాతవార్త :** హస్తినా పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన తొలి తెలంగాణ తేజం. గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించి తమ సమాజ స్థాపనకు తన ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. ఆదివారం ఐటీడీఏ సమావేశం మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశానుసారం కార్యాలయంలోని సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. బడుగు, బలహీన, పేద ప్రజల పాలిట ఆపద్భాంధవుడు, క్షత్రియ దే పట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడు. సబ్బండ వర్ణాల బలగంతో రాజ్యాధికారం సంపాదించాడని ఆమె అన్నారు. రాజ్యాధికారం గురించి ఆలోచించడమే పాపమైన కాలంలో సింహాసనాన్ని అధిష్టించిన బహుజన చక్రవర్తి, నవాబుల సుబేదారిగా మారిన అగ్రవర్ణ దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని అన్నారు. 17వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై పోరు విత్తనాలు నాటిన విప్లవకారుడు, బలహీన వర్గ కుటుంబంలో పుట్టి రాచరిక పునాదులను కదిలించిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని, తెలంగాణ పౌరుషాన్ని పోత పోసుకున్న సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా కిలాషాపూర్‌లో జన్మించాడని, తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వస్వమై పాపన్న పెంచి, రాచరిక వ్యవస్థ నీడలో జమీందారులు, జాగిర్దారులు, భూస్వామ్య దొరలు సాగిస్తున్న అరాచకాలను ప్రత్యక్షంగా చూసి, అతని కులవృత్తిని వదిలిపెట్టి, ప్రజల కోసం మొత్తం బహుజన కులాలను ఏకం చేసి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి, అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడిలపై, దాడి చేసి ఆ సంపదను బహుజన పేదలకు పంచి ఇచ్చాడని, అలాగే గడిలో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి, చిన్నచిన్న సంస్థానాలను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరించాడని, స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేసాడని, కులవృత్తులను ప్రోత్సహించి వేలాది ఎకరాల్లో తాటి, ఈత, జీలుగు చెట్లను నాటించాడని, ఢక్కన్ సామ్రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి, గోల్కొండ కోటపై బహుజన స్వాతంత్ర బావుటా ఎగరవేసిన సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది శ్రీనివాస్, భోజన్న, జూమ్లాల్, భాస్కర్, నర్సమ్మ, అనూష, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

ఖమ్మం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్న 313 వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం లకారం ట్యాంక్‌బండ్ వద్ద గల సర్వాయి పాపన్న విగ్రహానికి అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తుందని



తెలిపారు. పాపన్న పోరాట పటిమలు ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే



లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. బహుజన రాజ్యం కొరకు గోల్కొండ కోటను అధిరోహించి, సింహాసనాన్ని వశపరు చుకున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్వాయి పాపన్న అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, బీసీ సంఘాల నాయకులు కత్తి నెహ్రూ, అమరనేని వెంకన్న, లింగాల రవికుమార్, సుగుణరావు, లింగయ్య, అంజయ్య, శ్రీనివాసరావు, రామారావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రూ**

భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు 3వ తేదీ నుండి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్‌ద బెస్ట్, విజయోస్తు శుభాకాంక్షలు తెలపుతూ, అభినందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు తప్పకుండా నేను చెప్పే ఈ సూత్రాన్ని పాటిస్తే 10/10 రిజల్ట్‌తోపాటు మీరు అనుకున్నది తప్పకుండా సాధిస్తారని ఆయన అన్నారు. ప్రతిరోజు రాత్రిపూట పది గంటల వరకు చదవండి, తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాలకు నిద్ర లేవండి, మనుసులో ఆందోళన పెట్టుకోకుండా ప్రశాంతంగా ఉండండి, ఎట్టి పరిస్థితులలోనూ రాత్రిపూట నిద్ర భంగం కానివ్వకండి, ఉదయం 4:30 నుండి 6:30 వరకు చదవండి, ఒక అరగంట విశ్రాంతి తీసుకోండి, అరగంట కాలకృత్యాలకు, స్నానానికి కేటాయించండి, తర్వాత పుస్తకం మెయిన్ పాయింట్స్ తిరగేయండి, పౌష్టికాహారం లైట్‌గా తీసుకోండి, ఉదయం 8:30 కల్లా దూరం వారు, 8:45 కల్లా దగ్గర వారు పరీక్షకు బయలు దేరండి, 8:50 కల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోండి, ప్రశాంతంగా పరీక్ష హాల్లోకి వెళ్ళండి, ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్స్ చెప్పే సూచనలు గమనించండి, జవాబు పత్రం



ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి, ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి, బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి, తప్పులు, కొట్టివేతలు లేకుండా వ్రాయండి, రాసేటప్పుడు ప్రశ్న నెంబర్, సెక్షన్ రాయండి, జవాబు అవ్వగానే గీత కొట్టండి, మరొక ప్రశ్నకు ఉపక్రమించండి, చివరకు తెలియని ప్రశ్నలు, ఛాయస్ ట్రై చెయండి, గుర్తు రాకపోతే తలని ఎడమవైపు తిప్పి ఆలోచించండి, చివరి 15 నిమిషాలు రాసిన పేపర్‌ని ఒకసారి పరిశీలించండి, తప్పులు, ప్రశ్న నెంబర్లు సరి చూడండి, బిట్ పేపర్ ఇవ్వగానే దారంతో కట్టండి, ముందు తెలిసినవి వ్రాసి, చివరగా ఆలోచించి అసలు ఏది వదలకుండా పూర్తి చేయండి, వార్నింగ్ బెల్ కొట్టిన లేవకండి, అన్ని పరిశీలించాక తృప్తిగా బయటకు రండి, నేరుగా ఇంటికి వెళ్లి లాంట్ చేసి ఒక గంట నిద్రించండి, తర్వాత రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్యలో 15 నిమిషాలు గ్యాప్ ఇస్తూ చదవండి, బొమ్మలు, మ్యాప్, గ్రాఫ్ పేపర్ మీద పెన్ ఉపయోగించకండి, బుద్ధిమంతులుగా మసలండి, కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి, చక్కని విజయాన్ని అందుకొని మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, అమ్మ, నాన్నలను మీకు సంబంధించిన ఏటీడీఓలను, ఏసీ ఎంఓలను, మీ యొక్క టీచర్లను సంతోషపెట్టి మీరు తప్పకుండా పరీక్షలలో విజయం సాధిస్తారని ఆ దిశగా మిమ్మల్ని దీవిస్తూ మర్కొసారి విజయోస్తు ఆల్‌దిబెస్ట్ తెలిపుతున్నాను అని అన్నారు.

# యువకులు తీసుకున్న శిక్షణను మననం చేసుకుంటుండాలి

**-మెయిన్స్ ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి హాజరైన డీడీ రమాదేవి**

భద్రాచలం, ప్రభాతవార్త : ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు మెయిన్స్ పరీక్షల కొరకు ఇచ్చిన ఉచిత శిక్షణను ఇంటికి వెళ్లిన తర్వాత కూడా ఇక్కడ తీసుకున్న శిక్షణ మననం చేసుకుంటూ ఈ నెలలో జరిగే పోటీ పరీక్షలకు హాజరై తప్పనిసరిగా ఉద్యోగం సాధించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు సూచించారు. ఆదివారం సాయంత్రం ఐటీడీఏ ప్రాంగణంలోని పిఎంఆర్‌సీ భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు నిర్వహించిన మెయిన్స్ ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశానుసారం గిరిజన విద్యార్థులు



తప్పనిసరిగా పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు సంపాదించాలని దృఢ సంకల్పంతో 60 రోజులపాటు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి, నిష్ణాతులైన ఫ్యాకల్టీలను నియమించి శిక్షణకు తగినట్టు అన్ని రకాల యూనిఫామ్‌తో పాటు, స్టడీ మెటీరియల్ బూట్లు, సమయానుకూలంగా పౌష్టికారమైన ఆహారము, అందించి మీరు తీసుకుంటున్న శిక్షణ గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఫ్యాకల్టీలకు సూచనలు ఇస్తూ, మీరు తప్పనిసరిగా ఉద్యోగాలు సాధించేలా తోడ్పాటు అందించిన నందున ఆయన నమ్మకాన్ని నిలబెట్టి ఉద్యోగాలు సాధించినప్పుడే పిఓకి మనం మంచి బహుమానం అందించినట్లు అవుతుందని, అందుకు తగినట్లు మీరు తీసుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని తప్పకుండా ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. శిక్షణ తీసుకున్నంత మాత్రాన ఇంతటితో మీ బాధ్యత తీరలేదని, మీరు తీసుకున్న శిక్షణ సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో పాల్గొని మంచిగా రాసి ఉద్యోగాలు సాధించినప్పుడే మీ తల్లిదండ్రులకు, మీ గ్రామాలకు మంచి పేరు ప్రతిష్టతులు తీసుకొని వచ్చిన వారు అవుతారని, అందుకు తగినట్లు మీరు తప్పనిసరిగా ఉద్యోగాలు సంపాదిస్తామని కంకణం కట్టుకొని ఉద్యోగం సాధించిన తర్వాతనే ఐటీడీఏకి వచ్చి అధికారులు అందరికి శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. ఏసీఎమ్ఓ రమణయ్య, అసిస్టెంట్ ఏసీఎంఓ బావసింగ్, ఫ్యాకల్టీలు సతీష్, ఉపేందర్, విజయభాస్కర్, వేణు, అశోక్‌కుమార్, మోతిలాల్, వెంకన్న, రెడ్డి, శ్రీనివాసరావు, పార్వతి, కృష్ణారావు, కత్తి వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు దొర తదితరులు పాల్గొన్నారు.




## ఇటికాల భాస్కర్‌కు వాస్తు రత్న పురస్కారం

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



గృహ నిర్మాణ రంగంలో గత 20 సంవత్సరాలుగా విశేష కృషి చేసినందుకు గాను విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విశ్వజ్యోతి జ్యోతిష్య సంస్థ ఇటికాల భాస్కర్‌ను వాస్తు రత్న బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ గ్రంథ రచయిత, జ్యోతిష్య నిపుణులు పుచ్చా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇటికాల మధ్యతరగతి గృహ నిర్మాణానికి సంబంధించి వివిధ భాషల్లో పదికి పైగా పుస్తకాలు రాశారన్నారు. ఆయన రచనలు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బహుళ ప్రాచుర్యం పొందాయని, సనాతన వాస్తు శాస్త్రాన్ని, ఆధునిక ఇంజనీరింగ్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ నిబంధనలను అనుసంధానిస్తూ రాసిన పుస్తకాలు తెలుగు విశ్వవిద్యాలయం వాస్తు కోర్సుకు రిఫరెన్స్ గ్రంథాలుగా గుర్తింపబడ్డాయని తెలిపారు. భాస్కర్‌కు వాస్తు రత్న బిరుదు అందించడం పట్ల పలువురు వక్తలు అభినందనలు తెలియజేశారు.

## సఫియా బేగంకు డాక్టరేట్

ఖమ్మం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్ రోడ్డు ప్రాంతానికి చెందిన షేక్. సయ్యద్ అలీ, గౌసియా బేగంల ద్వితీయ కుమార్తె షేక్. సఫియా బేగంకు ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ కె.వి.కె. వాసుదేవచారి పర్యవేక్షణలో "కాంపరేటివ్ ఆఫ్ ప్రొడక్టివిటీ ఇన్ అండర్ గ్రౌండ్ అండ్ ఓపెన్‌కాస్ట్ కోల్‌మైన్స్ ఇన్ సింగరేణి కాలరీస్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు గాను డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. సఫియా బేగం ప్రస్తుతం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ రావడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు, కాలేజీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## రంజాన్ మాసానికి మరేది సాటిరాదు

**- మహమ్మద్ అబ్దుల్ ఖవీ**

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక ఆనందానికి, ఆరోగ్య జీవనానికి రంజాన్ అద్భుత మాసమని, దానికి సాటి మరొకటి లేదని తెలంగాణ రాష్ట్ర మదర్సా సలహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖవీ అన్నారు. రంజాన్ నెలలో చేసే పుణ్యకార్యాలు, సోదర భావం, ఉపవాసాలు, ఆహార నియామాలు పూర్తిగా అలవర్చుకోవడం ద్వారా మనిషి సంపూర్ణ జీవితాన్ని ఆస్వాదించగలుగుతాడన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని ఇదారా తాలీముల్ ఇస్లాం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అబ్దుల్ ఖవీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో చేసే ప్రతి దైవ కార్యానికి ఏడురెట్ల పుణ్య ఫలం వస్తుందన్నారు. ఇంతటి మహత్తర మాసాన్ని పేద, ధనికులు, స్వల్ప కాలిక రోగులు సాకులు చూపి ఉపవాసాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. అదేవిధంగా యువకులు నిష్టతో నమాజ్ ప్రార్థనల్లో భాగస్వాములు కావాలని, చెడు వ్యసనాలకు చరమగీతం పాడాలని హితబోధ చేశారు. సమస్త మానవాళి కోసం అవతరించిన పవిత్ర గ్రంథం ఖురాన్ చదవడం, వినడం, నేర్చుకోవడానికి సమయం కేటాయించాలని కోరారు. ముస్లింలు అధికంగా నివాసముండే ప్రాంతాల్లో మొహల్లా కమిటీలు ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని మహ్మద్ అబ్దుల్ ఖవీ సూచించారు. ఆధ్మాత్మిక ప్రసంగానికి ముస్లింలు పెద్దసంఖ్యలో హాజర య్యారు. ఈ సందర్భంగా తాలిముల్ ఇస్లాం మదర్సా ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు అబ్దుల్ ఖవీని శాలువాతో ఘనంగా సత్కరించారు.




# నేటి నుండి పది పరీక్షలు

**-మణుగూరులో 5 పరీక్ష కేంద్రాలు**

**-హాజరు కానున్న 909 మంది విద్యార్థులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:*
10వ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమై ఈ నెల 13 వరకు జరగనున్నాయి. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మణుగూరు మండల కేంద్రంలో 5 పరీక్ష కేంద్రాల్లో 909 మంది విద్యార్థులు రాయనున్నారు. మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్, ఎక్స్‌లెంట్ స్టార్ హైస్కూల్, సింగరేణి హైస్కూల్, శ్రీ సత్యభాస్కర్ హైస్కూల్, శ్రీచైతన్య హైస్కూళ్లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 70 మంది సిబ్బంది పరీక్షలు పర్యవేక్షించనున్నారు. ప్రతి కేంద్రంలో సీఎస్, డీవోతోపాటు ఇన్విజిలేటర్లు, క్లర్క్, అంటెండర్లు ఉంటారు. విద్యార్థులకు ఉదయం9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు 8:30 గంటలకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని మణుగూరు మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి తెలిపారు.

## విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:*



విద్యార్థులు భవిష్యత్తుకు పునాది పదవ తరగతి అని, పది పరీక్షలకు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, భయానికి తావు లేకుండా ప్రశాంతంగా హాజరు కావాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్ విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారని, పది విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## నాణ్యతతో పనులు నిర్వహించాలి

**-మణుగూరు లైబ్రరీ భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఈఈ తనాజీ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:*



పనులు నాణ్యతతో ఉండాలని, సకాలంలో లైబ్రరీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, పనులను దగ్గర ఉండి పర్యవేక్షించాలని ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ జె.తనాజీ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో నూతనంగా ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సకాలంలో పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఈవీఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

*అశ్వాపురం,ఏప్రిల్02,ప్రభాతవార్త.*



నేటినుండి (సోమవారం) జరుగనున్న పదవతరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్దం చేసినట్లు ఇంచార్జ్ ఎంఈఓ వీరస్వామి తెలిపారు. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు అశ్వాపురం, మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. 209మంది విద్యార్ధినీ, విద్యార్ధులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. అశ్వాపురం పరీక్షా కేంద్రంలో 102మంది, మల్లెలమడుగు కేంద్రంలో 107మంది విద్యార్దులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.

## మణుగూరు మండల చాతాద శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షులుగా రవి

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:*



మణుగూరు మండల చాతాద శ్రీవైష్ణవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పెరంబధూర్ రవి, ఉపాధ్యక్షులుగా రమణమూర్తి, మహిళ ఉపాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మీ, కార్యదర్శిగా సీతారాములు, సహాయ కార్యదర్శిగా ప్రవీన్, సహాయ కార్యదర్శి(సాంప్రదాయం) వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శిగా గూడూరు కృష్ణలను ఎన్నుకున్నారు. అందరూ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. మదనమోహన్, భాగ్యలక్ష్మీ, ఉదయ్‌కుమార్, శేషుకుమారి, నాగేశ్వరరావు, శిరీష, మంగతయారు, కొండల్‌రావు, నరేందర్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## అతి వేగం..మహిళ ప్రాణం తీసింది

*మణుగూరు రూరల్ ఏప్రిల్ 02 ప్రభాతవార్త:*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామ సమీపంలో ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం,అతివేగం కారణంగా ఓ మహిళ మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు ఎస్సై.రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పినపాక మండలం పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన పుస్తం భవాని(29) బోళ్ల (గిన్నెల)వ్యాపారం చేస్తూ ఆదివారం ఉదయం బోళ్ల బస్తాతో సహాఆటో ఎక్కి డ్రైవర్ పక్కనే కూర్చోని మణుగూరు వస్తుండగా విజయనగరం వద్ద ఆటో డ్రైవర్ అతివేగం,నిర్లక్ష్యంగా ఆటో నడపడంతో ముందు కూర్చున్న మహిళ అదుపు తప్పి కిందపడి తలకు బలమైన గాయం కాగా వెంటనే స్థానికులు మణుగూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మహిళ మృతి చెందిందన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై రాజ్‌కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి వివరాలను సేకరించారు. భవాని మృతదేహాన్ని పోస్టుమార్ధంకు తరలించి,మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి 5పిల్లలు ఉన్నారు.

## మతసామరస్యాన్ని చాటుకున్న రేగా కాంతారావు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు నియోజక పర్యటనలో అద్భుతమైన ఘటన చోటు చేసుకుంది.పర్యటనలో తనతో పాటు ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిలాలన మైనార్టీ సెల్ నాయకులు అన్వర్ పవిత్ర ఉపవాస దీక్షలో ఉన్నందున నమాజ్ సమయం కావడంతో రోడ్డుపైనే నమాజు చేశాడు ఆయతే నమాజు ముగిసేవరకు అక్కడే ఉన్న రేగా కాంతారావు తీరు పట్ల జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు కురిపిస్తున్నారు,ఒక ఎమ్మెల్యే ఆయి ఉండికూడా మిత్రుని కోసం నమాజ్ ముగిసే వరకు ఉన్న రేగా కాంతారావు మత సమారస్యానికి నిదర్శనం అని అంటున్నారు నియోజక వర్గ ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ప్రభుత్వం నిర్వహించడం హర్షనీయం

*అశ్వాపురం,ఏప్రిల్02,ప్రభాతవార్త*



సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతిని ఆదివారం మొండికుంటలో గౌడసంఘం మండల ఉపాధ్యక్షులు గంగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా మొట్టమొదటిసారి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించడం హర్షనీయం అన్నారు.ఛత్రపతి శివాజి సమకాలికులు,బడుగు బలహీన వర్గాలను ఏకంచేసి గోల్కొండతో పాటు,తెలంగాణ ప్రాంతంలో సుమారు 32కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన బహుజన చక్రవర్తి పాపన్నగౌడ్ అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు పొడిశెట్టి వెంకన్నగౌడ్,పొడిశెట్టి రాములుగౌడ్,సురేష్‌గౌడ్,చలమల వీరేశ్,చలమల సతీష్,కొండా వీరయ్య,గంధసిరి ఉప్పలయ్య,పొడిశెట్టి అనిల్,గోపగాని సత్యనారాయణ,పర్శబోయిన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

**గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విప్ రేగా**

**కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకూ సంక్షేమ ఫలాలు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు..అనారోగ్యంతో గతకొన్నిరోజులుగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు.కరకగూడెం మండలంలో ఆదివారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా రేగళ్ల గ్రాపంచాయతీ పరిధిలోని పడిగాపురం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.నిరుపేద ప్రజలకు అండగా బిఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందని సీఎం కేసీఆర్ సారధ్యంలో అద్భుతమైన పథకాలు అమలుచేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పల్లెకూ అబివృద్ధి ఫలాలు,ప్రతి ఇంటికీ సంక్షే పథకాలు అందుతున్నాయని,అలాగే పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైదులుయాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన గుత్తా, ఎమ్మెల్యే

*అలగడప(మిర్యాలగూడరూరల్), ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్ తల్లి సర్వణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అదివారం మిర్యాలగూడ మండలం అలగడపలో నిర్వహించిన నిర్యాణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు పాల్గొని సర్వణమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి సైదులుయాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు నూకల హన్మంతరెడ్డి, బంటు శ్రీనివాస్, చిటి్టబాబునాయక్, హాతీరాం, మదార్‌బాబా, గడగోజు ఏడుకొండలు, సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, దాములూరి రంగారావు, బోగబోయిన రాజుయాదవ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పూసాటి రాజయ్య, మాజీ డైరెక్టర్ పులి జగదీష్, అర్.వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఎండి షోయబ్, తదితరులు




## విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్



*తుంగతుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:*

రాజరిక వ్యవస్థలో జమీందారుల జాగిర్దారుల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండెగాని రాములుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద వర్గాల కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నిరంతరం శ్రమించిన తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు తాటికొండ సీతయ్య, గౌడ సంఘం నాయకులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, బత్తుల జలందర్, పులుసు వెంకన్న, తొట్ల సుధాకర్, గోపగాని సైదులు, రమేస్, వీరయ్య, వెంకన్న, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న వర్ధంతి వేడుకలు



*ఆలేరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న యువసేన ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న యువసేన అద్యక్షులు పులిపలుపుల మహేష్‌గౌడ్, కల్లుగీత పరిశ్రామిక సంఘం అద్యక్షులు గానగని శంకర్‌గౌడ్, యువసేన ప్రధాన కార్యదర్శి సీసా రాజేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు గణగాని రాముగౌడ్, సీసా సత్తయ్యగౌడ్, ప్రవీణ్, మొరిగాడి ఆనంద్‌గౌడ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## రంగ స్థల కళాకారులను ప్రోత్సాహించాలి



*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల వినియోగం పెరగడంతో పాటు పాశ్చాత్య సంస్కృతులను అలవరుచుకుంటున్న ప్రస్తుత సమాజంలో సాంఘీక, పౌరాణిక, పద్యనాట్య కళాకారులను ప్రోత్సహించాలని మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షులు తడకమళ్ల రామచందర్‌రావు అన్నారు. సూర్యాపేటలోని విజయభాను కళాసమితి వజ్రోత్సవాల సందర్భంగా తమ కళాకేంద్రం ప్రదర్శించిన ఎస్‌విఅర్ శర్మ రచించిన రావణనాటకం చక్కటి సందేశాన్ని ఇవ్వడంతో పాటు అహుతులను అకట్టుకుందన్నారు. నాటకంలో తమ ప్రతిభను ప్రదర్శించిన నటినటులు బోయినపల్లి భజంగరావు, పులి కృష్ణమూర్తి, పిఎల్ఎన్ శర్మ, శ్రీనివాస్‌శర్మ, యడ్ల వెంకటేశ్వర్లు, జివి ముస్తాపలను నిర్వాహకులు శాలువాలు కప్పి మోమెంటోలను అందజేశారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ బిసి సంక్షేమ సంఘం, గౌడ్ సంఘం అధ్వర్యంలో తొలి బహుజన చక్రవర్తి సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి సందర్భంగా అదివారం అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ సమకాలికులు, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసిన గొల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశం తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం డివిజన్ అధ్యక్షులు శ్రీరాములు, నియోజకవర్గ అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు జేరిపోతుల రాములుగౌడ్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, రాములు, గీతకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి రూ. 10వేలు ఆర్థిక సహాయం

*నకిరేకల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :*

మంగలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాధరి సైదులు తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా ఖర్చులు నిమిత్తం బిజిఆర్ ఫౌండేషన్ నుండి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. బాధితునికి మెరుగైన వైద్య కోసం తనవంతు సహకారం చేస్తానని బరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల శ్రీను, ఎస్‌సి మండల నాయకులు బొల్లేద్దు లక్ష్మయ్య, పెద్దమాల రామచంద్రం, మరియు బిజిఆర్ సైన్యం ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*త్రిపురారం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 3న ఉదయం 11గంటలకు ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. అమె మాట్లాడుతూ నిర్ణీత సమయానికి గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు. అమె వెంట ఎంపిఓ బిక్షంరాజు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కలకొండ శివలున్నారు.

## సదరం శిబిరాల షెడ్యూల్ విడదల

*త్రిపురారం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

జిల్లాలోని అర్హులైన శారీరక, మానసిక దివ్యాలంగులకు ధృవీకరణపత్రాలు జారీ చేసేందుకు ఈనెల సదరం శిబిరాల షెడ్యూల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పధక సంచాలకుల కార్యాలయంలో ఈనెల 3న విడుదల చేయనున్నట్లు ఎపిఎం ఎస్.అశోక్‌కుమార్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మంగళవారం, గురువారం శారీరక వైకల్యం, మొదటి బుధవారం (6.4.2023), కంటి రుగ్మతులపై రెండవ బుధవారం(12.04.2023), వినికిడి లోపం (19.04.2023)న సమీప సేవా కార్యకేంద్రంలో అయా క్యాటగిరిల దివ్యాంగులు సదరం శిబిరాల స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. వారికి నిర్దేశించిన తేదీల్లో జిల్లా అసుపత్రుల్లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదరం ధృవీకరణ పత్రం పొందేందుకు మధ్యవర్తులను నమ్మిపోవద్దని, అర్హతలేని వారు ధృవీకరణపత్రం పొందుటకు ప్రయత్నించుట, పొందడం, ఇచ్చుట శిక్షార్హులవుతారన్నారు.

## సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలి



*యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్), ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ నరిసింగ్ కోటయ్య అన్నారు. కెఎన్ఎం డిగ్రీకళాశాల అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రత్యేక శిభిరాల్లో భాగంగా మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో గత వారం రోజులుగా పలు సామాజిక సేవా, పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై శ్రమదానం చేసిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా అదివారం ఎన్ఎస్ఎస్ బృందం సభ్యులు గ్రామంలోని పాఠశాలలు,వీధుల వెంట రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను తొలగించి మురికాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సమన్వయకర్త వెంకటరమణ, ఐక్యూఏసి కో-అర్డినేటర్ రాంరెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిక్షంగౌడ్‌ను సస్పెండ్ చేయడం సరైంది కాదు

*మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

పిఅర్‌టియు జిల్లా అధ్యక్షుడు సుంకరి బిక్షంగౌడ్‌ను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని మిర్యాలగూడ పిఅర్‌టియు నాయకులు పేర్కొన్నారు. ఎలాంటి షోకాజ్ నోటీస్ ఇవ్వకుండా, అదారాలు చూపకుండా పిఅర్‌టి నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరుతూ బిక్షగౌడ్ చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా మిర్యాలగూడ నుండి పిఅర్‌టియు శ్రేణులు నల్లగొండకు తలిరివెళ్లారు. వెళ్లిన వారిలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దీరావత్ సీతారాములు, గుడిపాటి కోటయ్యయాదవ్, రాష్ట్ర బాధ్యులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డితో పాటు కిశోర్‌కుమార్, పరమేష్, శ్రీనివాస్‌గౌడ్, వడ్డగాని జానయ్య,

# క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు-ఘనంగా మట్టల ఆదివారం వేడుక





అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మట్టల ఆదివారం పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు శిలువ వేయడానికి ఆరురోజుల ముందు ప్రజలు మట్టలతో రహదారిపై వస్త్రాలను ఏర్పరచి ఊరేగించారని అప్పటి నుండి గుడ్‌ఫ్రైడేకి ముందు ఆదివారం ప్రతీ ఏడాది ఈ విధంగా మట్టల పండుగ నిర్వహించడం జరుగుతుందని క్రైస్తవ మత బోధకులు పేర్కొన్నారు. ఈ క్రమంలో పట్టణంలో సిఎస్ఐ సంఘస్థలు పాస్టర్ దేవదానం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈత ఆకు మట్టలకు పూలతో అలంకరించి పట్టణంలోని పలు వీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ దేవుని స్తుతించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలతో మట్టలతో ప్రదర్శనలు నిర్వహించి ప్రార్థనలు జరిపారు.




## ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి



అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

దోపిడీ వ్యవస్థకు తిరుగుబాటే విముక్తి అని నమ్మి, కల్లుగీసే కత్తిని ఖడ్గంగా మార్చి, ఉద్యమ స్ఫూర్తినినాటిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314 వ వర్ధంతిని ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణా ప్రభుత్వం కూడా వీరుల త్యాగాలు ముందు తరాలకు ఆదర్శం కావాలని అధికారికంగా జయంతులు, వర్ధంతులు జరపాలంటూ ఆదేశించింది. అందులో భాగంగా పాపన్న గౌడ్ వర్ధంతిని పలు ప్రభుత్వకార్యాలయాలతో పాటు పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించారు. పలువురు మాట్లాడుతూసాధారణ కుటుంబం నుండి వచ్చి తురుష్క సైనికులను ఓడించి, గెరిల్లా సైన్యాన్ని ఏర్పరిచి గోల్కొండ కోటను సైతం చేజిక్కించుకున్న మహావీరుడని కొనియాడారు. పాపన్నగౌడ్ జీవితం భావితరాలకు ఆదర్శం కావాలనికోరారు.

## ఘనంగా స్వామి వారి తెప్పోత్సవం

*-రాముని అనుగ్రహంతో దొంగ సైతం భక్తునిగా మారిన శుభవేళ*
*-అత్యంత వైభవోపేతంగా దొంగలదోపు కార్యక్రమం*



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీసీతారాముల కళ్యాణం నాటి నుండి జరిగే వసంతపక్ష ప్రయుక్త ఉత్సవాల్లో భాగమైన నాలుగవ రోజు స్వామి వారి తెప్పోత్సవం, దొంగలదోపు కార్యక్రమాలను ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుండి 4 గంటలకు తలుపులు తీసి సుప్రభాతం సేవ, అంతరాలయంలో అర్చనలు, సువర్ణ పుష్ప అష్టోత్తర శతనామార్చన, శ్రీస్వామి వారి అంతరాలయ అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని



ఊరేగింపుగా పవిత్ర గౌతమీ నదీ తీరానికి మేళతాళాలు, వేదపండితులు వేద మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో స్వామి వారిని ఆశీనులను చేసి పవిత్ర గౌతమీ నది వద్దకు తీసుకుని వెళ్ళారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన హంస తెప్పపై ఆశీనులను చేసి పవిత్ర గౌతమీ నదిలో విహరింపచేశారు. అనంతరం స్వామి వారిని తిరిగి రామాలయంనకు తీసుకుని వచ్చారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అనంతరం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా దొంగలదోపు



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి వేద పండితులు వివరిస్తూ అళ్వారుల్లో ఒకరు స్వామి వారి ఆభరణాలను దొంగలించడం జరిగిందని అట్టి దొంగను స్వామి వారి అనుగ్రహంతో భక్తుడిగా మారడం జరుగుతుందని, దొంగలను సైతం స్వామి వారి అనుగ్రహంతో పరమభక్తిగా మార్చే ప్రక్రియను దొంగలదోపు కార్యక్రమంగా వర్ణిస్తారని తెలియజేశారు. అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారు అశ్వవాహనంపై ఆశీనులై తిరువీధి కార్యక్రమంలో భాగంగా నేరుగా భక్తుల సమక్షంలో వచ్చి దర్శనమిచ్చారు. అశ్వవాహనంపై ఆశీనులైన శ్రీసీతారామలక్ష్మణులను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కన్నులారా వీక్షించి తరించారు.

## సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

భవిష్యత్‌లో సిపిఐ, సిపిఎంల ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని ఇందుకోసం ఈనెల 9న హైద్రాబాద్‌లో రెండు పార్టీల ఉమ్మడి సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెటు బడిదారులు కొమ్ముకాసే పాలకులను ఎదుర్కోవాలంటే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలు చేయాలంటే వామపక్ష పార్టీల ఐక్యత అత్యవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి పుల్లయ్య, పిట్టల అర్జున్, చిరంజీవి, దొడ్డా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో 12రకాల వుస్తువులు పంపిణీ చేయాలి



అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

రేషన్ షాపుల్లో 12రకాల వస్తువులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో కార్యాలయంలో పివైఎల్, పిఓడబ్ల్యూ పాల్వంచ డివిజన్ జాయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు నిత్యావసర సరుకులను 12 రకాలు బియ్యం, వంట నూనె, కందిపప్పు, పెసరపప్పు, గోధుమ పిండి, పంచదార, టిపొడి, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, పల్లీలు, సబ్బులు పంపిణీ చేసి వాటిని ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు ప్రజల వద్ద దోచుకుంటూ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో కుంజ అర్జున్, నూప సరోజిని, వాసం బుచ్చిరాజు, తోడెం దుర్గ, కంగాల భూలక్ష్మి, పద్మ, గంగ, లక్ష్మి, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నామాను కలిసిన సర్పంచ్‌లు

దమ్మపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావును మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. నియోజకవర్గ పర్యటనలో ఉన్న నామాను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నెం అప్పారావుతో కలిసి జమేదారుబంజర, లింగాలపల్లి పంచాయతీల సర్పంచ్‌లు కలిసి వారి పంచాయతీలోని సమస్యలను నామాకు వివరించారు. వీటిపై స్పందించిన నామా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జమేదారుబంజర సర్పంచ్ పాశం ప్రసాద్, లింగాలపల్లి సర్పంచ్ వాడె శ్రీనివాసరావు, యువనాయకులు ఎలికె నాగబాబు పాల్గొన్నారు.

## టౌన్ ఫీడర్‌ను ప్రారంభించిన మెచ్చా

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త



విద్యుత్‌శాఖ టిడి నిధుల నుండి సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ నుండిమండల కేంద్రంలోకి నూతనంగా వేసిన త్రీఫేస్ లైన్ (టౌన్ ఫీడర్) ను ఆదివారం స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రముఖ దేవాలయాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, గురుకులాలుమండల కేంద్రంలో ఉండటంతో విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా ఉండేందుకే ఈ టౌన్ ఫీడర్‌ను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల గురుకులం వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రహరీ సమస్యను ఉపాధ్యాయులు యమ్మెల్యేదృష్టికి తీసుకు వెళ్ళగా సంబంధిత శాఖా అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరలోనే ప్రహరీ సమస్య తీరుతుందనిహామీ ఇచ్చారు. అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న బిఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఈయన వెంట యంపిపి లలిత, సర్పంచ్ పద్మ, డిఇ శేషాద్రి, ఏడి యాసిన్, ఏఇలు తరుణ్, నర్సింహారావులు, లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు విద్యుత్‌శాఖసిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అంకమ్మతల్లి జాతర



అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

5 రోజుల పాటు నిర్వహించనున్న అంకమ్మతల్లి జాతర శనివారం రాత్రి బందారు పల్లెంతోప్రారంభమైంది. ఆదివారం మైలపట్నం, కొలబియ్యం, అమ్మవారి గ్రామ సేవ, పుట్ట బంగారం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కోలాట ప్రదర్శనలలో కోలాటబృందాల ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది. హైదరాబాద్ తెలంగాణా సాహిత్య అకాడమీ ద్వారా ప్రత్యేక ప్రతిభకనబరిచిన కోలాట బృందాలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేయటం జరుగుతుందని హరిహరఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు తెలియజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# పంచాయతీకి నాలుగు అవార్డులు

కారేపల్లి, ప్రభాతవార్త. ఏప్రియల్ 2

నూతన గ్రామ పంచాయతీగా ఆవిర్భవించిన గిద్దెవారిగూడెం స్వల్ప వ్యవధిలోనే జాతీయ స్తాయిలో వివిధ అంశాలకు సంబందించి నాలుగు అవార్డులను గెలుచుకుని సింగరేణి మండలంలోనే అన్ని పంచాయతీలకు మార్గదర్శకంగా నిలవటం విశేషం. పంచాయతీ సర్పంచ్‌గా జర్పల బోడమ్మ,పంచాయతీ కార్యదర్శిగా ప్రేమ్ నాయక్ విధులు నిర్వహిస్తూ పాలకవర్గం గ్రామస్తుల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపు లభించటం విశేషం. పౌర సేవల్లో భాగంగా నీటిని సంతృప్తికరంగా సరఫరా చేయడం, పంచాయతీలో డ్రాపవుట్ లేకుండా విద్యపై దృష్టి సారించడం, సోషల్ సెక్యూరిటీలో ముందంజలో ఉండటంతో నాలుగు అవార్డులు లభించాయి. నానాజీ దేశ్ ముఖ్ రాష్ట్రీయ గౌరవ పురస్కారాలను ఇటీవల ఎంపిడివో







కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్, ప్రధాన కార్యదర్శి అందుకున్నారు. అయితే పంచాయతీలో ప్రదానంగా గిద్దెవారిగూడెం గ్రామం నుండి ఆర్ అండ్ బి ప్రదాన రహదారి మార్గం వరకు ఒక కిమీ మెటల్ రహదారి కంకర తేలి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. దీనికి సంబందించి బిటి రహదారి నిర్మాణం చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని సర్పంచ్ కోరుతున్నారు. ఈ పంచాయతీలో 530 జనాభా , 150 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇకపోతే అవార్డులు సరే పంచాయతీలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడం అభివృద్ధికి ప్రదాన అవరోధంగా మారుతుంది. చింతల కుంట బోరు నుండి మిషన్ భగీరధ పైపులైన్ వరకు రూ. లక్ష 64వేలతో పాటు సుమారు రూ. 4లక్షలకు పైగా బిల్లులు రావాల్సి ఉంది. ఇకపోతే ఈ పంచాయతీలో వైకుంఠధామం, డంపింగ్‌యార్డు పనులు పూర్తయ్యాయి. చిన్నపంచాయతీకి నాలుగు అవార్డులు వచ్చి ఆదర్శంగా నిలుస్తున్నా పెండింగ్ బిల్లులు చెలి ంచటంలో జాప్యం జరుగుతుండటం ఇబ్బందికరంగా మారిందని సర్పంచ్ వాపోతున్నారు.

# ఇంటింటికి బిఆర్ఎస్ నేతల ప్రచారం

కారేపల్లి, ప్రభాతవార్త. ఏప్రియల్ 2

సింగరేణి మండలం మాణికా ్యరంలో సోమవారం జరగనున్న బిఆర్ఎస్ ఆత్మీయ సమే ్మళనానికి సంబందించి ఆ పార్టీ నేతలు ఆదివారం ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి సమ్మేళనానికి హాజరు కావాల్సిందిగా వినూత్న రీతిలో ఆహ్వానం పలుకుతున్నారు. గత 8 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గురించి తెలియజేస్తూ కుటుంబాలలో ఆసరా, ఇతర పథకాలకు సంబందించి అర్హులైన వారికి అందేలా జాబితాను కూపొందిస్తూ మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ప్రదానంగా స్తానిక సమస్యలకే ప్రాధాన్యత నిస్తూ వాటిని పరిష్కరించే క్రమంలో పార్టీ పరంగా చేయాల్సిన పనిని ప్రణాళిక



రూపొందించటమే ఈ ఆత్మీయ సమ్మేళనం ఉద్దేశ్యమని బిఆర్ఎస్ నేతలు తెలుపుతున్నారు. బ్యాండ్ మేళాలతో ఇంటింటికి తిరుగుతూ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శివరాత్రి పార్వతి అచ్చుయ్య, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, అజ్మీర వీరన్న, నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, బద్దూలాల్, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తొడిదెలగూడెం సర్పంచ్ బానోతు కుమార్, కడియాల రాజు,దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ ్య, వాంకుడోతు నరేష్, రాంకిషోర్‌నాయక్, యడ్లపలి రాము, యర్రబెల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణపై

# చిన్నచూపు చూస్తుంది: నామా

వైరా, ఏప్రిల్02,ప్రభాతవార్త:

వైరాలో బిఆర్ఎస్ పార్టీ ఆతీనమయ సమ్మేళనం వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. పార్లమెంటరీ పక్షన ేత నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరయ్యారు. ఎంపి నామా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, దేశవ్యాప్తంగా సంక్షేమ మ పథకాలు అమలు చేసేందుకు బిఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టిందని, మెడికల్ కాలేజీల మంజూరీలో కూడా తెలంగాణపై వివక్షత వ్యవహరిస్తుందన్నారు. మన రాష్ట్రాన్ని మనమే అభివృద్ధి చేసుకుంటు న్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రాంతాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు



చేసి కార్యకర్తలను ఉత్సాహపరచాలని, వైరా నియోజకవర్గంలో కారు గుర్తుపై పోటీ చేసే అభ్యర్థిని గెలిపించాలనికోరారు.ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌కి దక్కుతుందన్నారు. వర్గాలకతీతంగా కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి పావని, మార్కెట్ చైర్మన్ రత్నం, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్‌లు మరికంటి దేడికుమారి, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత, పవిత్రకుమారి, డాక్టర్ కోటయ్య, చల్లగుండ్ల నాగేశ్వరరావు, ధనేకుల వేణు, నూకల అన్నపూర్ణ, పార్టీ నాయకులు నూకల ప్రసాదరావు, మచ్చా బుజ్జి, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




## వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త. ఏప్రియల్ 2

సింగరేణి మండలం బజ్యాతండా పంచాయతీ బొక్కలతండాకు చెందిన అజ్మీర చిట్టిబాబు-నీల కూతురు సుకీర్తన చెవుల కుట్టు వేడుకల్లో బిఆర్ఎస్ నేతలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నేత ముత్యాల సత్యనారాయణ, మండల నాయకులు అజ్మీర వీరన్న, సర్పంచ్‌లు బానోతు పద్మ, రాందాస్, అజ్మీర రాందాస్, నాయకులు హక్కర్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

కారేపల్లి, ప్రభాతవార్త. ఏప్రియల్ 2



గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబందించి ముఖ్యమంత్రి కెసిఆర్ విడుదల చేసిన రూ. 10లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పాతకమలాపురం సర ్పంచ్ గుగులోతు పద్మా మంగ్యానాయక్ తెలిపారు మండల పరిదిలోని పాతకమలాపురంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్బంగా విడుదల చేసిన రూ.10లక్షల నిధులతో పాతకమలాపురంలో రెండు సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు ముత్యాలమ్మతల్లి గుడి వద్ద నుండి నారాయణరాజు ఇంటివరకు రూ. 5లక్షలు, గుగులోతు బిచ్చా ఇంటి నుండి వీరు ఇంటివరకు రూ. 5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌కు నిరంతరం కృషి చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుగులోతు మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రహదారులకు మహర్దశ




కారేపల్లి, ప్రభాతవార్త. ఏప్రియల్ 2

గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తుండటంతో అంతర రహదారులకు మహర్దశ చేకూరింది. గుంతల మయంగా మారి పాదచారులు సైతం నడవలేని స్తితిలో ఉన్న రోడ్డుకు ఎంఎల్‌ఏ రాములునాయక్ చొరవతో ఆదివారం సిసి రహదారి ప్రారంభించారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని నూతన పంచాయతీగా ఆవిర్భవించిన బజ్యాతండా పంచాయతీ నేడు 80 శాతంపైగా సిసి రోడ్ల నిర్మాణం పూర్తయింది. గతంలో ఆ గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉండేది. ఆర్ అండ్ బి మెయిన్‌రోడ్ నుండి అర కిలోమీటరు వరకు గల మట్టి రోడ్డును సిసి నిర్మాణం పూర్తిచేసి గ్రామస్తులకు ఇచ్చిన మాటను ఎంఎల్‌ఏ నిలబెట్టుకున్నారు గ్రామాభివృద్ధికి నిదులు కేటాయించటం పట్ల గ్రామస్తులు ఎంఎల్‌ఏకు ధన్యవాదాలు తెలిపారు.

# నీతి నిజాయితీకి మారు పేరుగా నిలిచిన ఎమ్మెల్యే సండ్ర

## -నిత్యం ప్రజల సేవకే అంకితమై కృషీవలుడు -సండ్రకు కితాబుచ్చిన ఎంపీలు బండి, రవి చంద్ర



**సత్తుపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

దళిత కుటుంబంలో జన్మిన్మించిన సామాన్య వ్యక్తి. నీతీ, నిజాయితీకి కట్టుబడి

ప్రజల మధ్య నిత్య కృషీవలుడుగా ఉంటూ సీఎం కేసీఆర్ వద్ద కోట్లాది రూపాయల నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పట్టుదలలో కృషి చేస్తున్న రాష్ట్రంలోనే ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అని ప్రముఖ వ్యాపారవేత్త, హెటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి మరియు మరో ఎంపీ వద్ది రాజు రవి చంద్రలు కితాబిచ్చిరు.

సత్తుపల్లి మండలం, గంగారం ఎంఆర్ గార్డెన్‌లో ఆదివారం మండలంలో 11 గ్రామ పంచాయతీల స్థాయి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షతన వహించగా, ముఖ్య అతిధులుగా ఎంపీలు హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనాల ఏర్పాటుకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనందుకు సంతోషంగా ఉందని వారు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇటువంటి సమ్మేళనాల వల్ల ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు పూర్తి స్థాయిలో ప్రచారం చేసినట్లవుతుందన్నారు.

దేశంలో ఎక్కడా ఇటువంటి సమ్మేళనాలు జరగలేదని, తొలిసారిగా సీఎం కేసీఆర్ రాష్టంలో ఏర్పాటు చేస్తున్నారని, ఈ రోజు ప్రజలు ముఖ్యంగా మహిళల ఉంచి మంచి స్పందన కనిపించిందని ఎంపీలు పార్థసారథిరెడ్డి, రవి చంద్రలు అన్నారు.

తనకు 20 ఏళ్ల వయస్సు నుంచే ఎమ్మెల్యే సండ్ర తెలుసని అవినీతి, అక్రమాలకు తావులేకుండా నీతి,నిజాయితీకి మరియు నమ్మకానికి పట్టుదలకు మారుపేరుగా నిలుస్తున్న సండ్ర పిలుపు మేరకు న్యూఢిల్లీలో తన ఇంట్లో శుభ కార్యక్రమం ఉన్నప్పటికీ సండ్ర యొక్క నిజాయితీ పరుడి మాట ప్రకారం ఇక్కడికి వచ్చానని పార్థసారథిరెడ్డి అన్నారు. ఏపనైనా శక్తి వంచన లేకుండా ప్రజల కోసం పని చేసే వ్యక్తి సండ్ర అని బండి కితాబిచ్చారు. నియోకవర్గంలో 73 గ్రామ పంచాయతీలలో తన ఐదేళ్లలో ప్రతి గ్రామానికి నావంతు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ఈ సందర్భంగా బండి అన్నారు. 9 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో 400 లక్షల కోట్లతో రైతుబంధు, రైతు భీమా, సిఎం రిలీఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదీముభాకర్ తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి సిఎం కేసీఆర్ అని ఎంపి రవి చంద్ర అన్నారు. రాష్ట్రంలో మరో 6 నెలల్లో జరిగే సాధారణ ఎన్నికలలో హ్యాట్రిక్ సాధించి టీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాని ఎంపీ రవి చంద్ర జోష్యం చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ఒక సారి లేదా రెండవ సారి ప్రజలు గెలుపించుకుంటారని సత్తుపల్లి ( పజలు మాత్రం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను మూడు సార్లు గెలుపించుకొని హ్యాట్రిక్ సాధించారని ఇది సత్తుపల్లి ప్రజల విశ్వాశాన్ని చూరగొన్న సండ్రను నాల్గవ సారి కూడా గెలిపించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మరోసారి చరిత్రకు ఎక్కించాలని ఎంపి రవిచంద్ర కోరారు. జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే కష్టపడి పనిచేసే ఎమ్మెల్యేలలో సండ్ర ఒక్కరేనని ఎప్పుడు చూసినా విశ్రాంతి లేకుండా గ్రామాలలో ప్రజల మధ్యనే ఉండే కృషీవలుడు ఎమ్మెల్యే సండ్ర అని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధుసధన్ అన్నారు. ఓ వర్గాన్ని తాను దూరంగా ఉంచుతున్నారని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తాను రాజకీయాలలో నైతిక విలువలతో ఎదుర్కొంటానే తప్ప వ్యక్తిగతంగా పోనని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తాగి తందనాలు ఆడుతున్నాని, కోడి పందాలు ఆడుతున్నానని ఎక్కడో కూర్చొని విమర్శిస్తున్నటువంటి ఆయన ఇవాల ఏ పార్టీకి పోతారో తెలియదని అలాంటి వ్యక్తిని ప్రజలు గమనిస్తున్నారని దుమ్ముంటే ఎదురుగా వచ్చి తనపై పోటీ చేసి గెలవాలని ఎమ్మెల్యే సండ్ర సవాల్ విసిరారు. ఈ కార్యక్రమానికి ముందుగా సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన తాను అవకాశం వచ్చినప్పుడల్లా ప్రభుత్వపరంగా సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, ఈ అభివృద్ధి తెలుగు రాష్ట్రాలలో ఆదర్శంగా నిలుస్తుందని తుమ్మల అన్నారు. నా ధ్యేయం సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను బేతుపల్లి, తమ్మిలేరు, లంకాసాగర్, పాలేరు, వైరా రిజర్వాయర్‌లోకి తీసుకెళ్లడమే తన ఆశయమని దీనికోసం ఇటీవల సీఎం కేసీఆర్‌తో మాట్లాడనని ఈ సందర్భంగా తుమ్మల చెప్పారు. ఈకార్యక్రమంలో డీసీసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరారవు, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజి ఆత్మ చైర్మన్ ఎస్.హరికృష్ణారెడ్డి, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసి కె. రామారావు, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి, మండల యూత్ అద్యక్షులు వల్లభనేని పవణ్, సర్పంచ్‌లు పాకాలపాటి శ్రీనివాసరావు, కంచర్ల రమాదేవి, శ్రీనివాసరావు, కళావతి, దేశిరెడ్డి రంగారెడ్డి, జయేంధర్‌రావులతో పాటు తదితర సర్పంచ్‌లు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు హాజరైనారు.

# పది పరీక్షలకు సర్వం సిద్దం -నేటి నుండి పరీక్షలు ప్రారంభం

**సత్తుపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

పదవతరగతి వార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సత్తుపల్లి మండలంలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయడానికి 7 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. నేటి నుంచి ప్రారంభమవుతన్న ఈ పరీక్షలకు 1180 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు పకడ్భంధీగా నిర్వహించడానికి 140 మంది ఉ పాధ్యాయులను ఇన్విజిలేటర్లగా నియమించినట్లు మండల విద్యాశాఖ అధికారి బి. రాములు తెలిపారు. మండలంలో ఈ దిగువ తెలిపిన కేంద్రాలలో ప్రభుత్వం పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేయగా, సత్తుపల్లి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హస్కూల్‌లో



160 మంది, జ్యోతి నిలయంలో 150 మంది, ఎ న్టీఆర్ నగర్‌లో 150 మంది,

జిహెచ్ఎస్ సత్తుపల్లిలో 185 మంది, సత్తుపల్లి జెడ్పి హైస్కూల్‌లో 195 మంది,

సీఎస్ఆర్ ఆధిత్య స్కూల్‌లో 170 మంది, బి. గంగారం జెడ్పి హైస్కూల్‌లో 170 మంది చొప్పున మొత్తం 1180 మంది విద్యార్థినీ, విద్యార్థులు పై ఏడు పరీక్షా కేంద్రాలకు హాజరై పరీక్షలు రాయనున్నారని ఎంఈవో రాములు ఆదివారం పత్రికలకు విడుదలచేశారు. పరీక్షా కేంద్రాల వద్దకు ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్‌లు తీసుకురాకూడదని, విద్యార్థులు సెల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ డైవైజర్‌లతో రాకూడదని, విద్యార్థులు సివిల్ డ్రస్‌లోల పరీక్షలు హాజరు కావాలని, పరీక్షా కేంద్రానికి విద్యార్థులు ఉదయం 8.30 గంటలలోపే పరీక్షా కేంద్రాలవద్దకు చేరుకోవాలని ఎంఈఓ రాములు తెలిపారు. ఏమైనా సమస్యలు వుంటే వివరాలకు సెల్: 9441270192 నెంబర్‌ని సంప్రదించాలని ఎంఈఓ రాములు కోరారు.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు గోపిశెట్టికి ఆహ్వానం

**పెనుబల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రంగారావు బంజర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, కవి విశ్లేషకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావుకు ఈ నెల 9, 10వ తేదీలలో తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందించి. ప్రపంచ తెలుగు సాహిత్య బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున కవులను, కళాకారులను ఒకే వేదికపైకి తీసుకు వచ్చి 48 గంటల పాటు నిర్విరామంగా నిర్వహి స్తున్న ఈ కార్యక్రమంలో ప్రస్తుత సమాజంలోని పరిస్థితులను తన కవితల ద్వారా తెలియజేయనున్నట్లు గోపిశెట్టి తెలిపారు.



# సత్తుపల్లి వార్త

## ఘనంగా మ్రానికొమ్మల ఆదివారం



**కల్లూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో పునీత జోజప్ప దేవాలయ విచారణ పరిధిలో క్రైస్తవులు ఆదివారం మ్రానికొమ్మల ఆదివారం పండుగను ఘనంగా ప్రత్యేక పూజలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురవీధులలో మ్రాని కొమ్మలను చేతపట్టుకుని, బైబిల్ వాక్యాలను స్మరించుకుంటూ, పురవీధులలో ప్రదర్శనగా చర్చిలోనికి వెళ్ళి క్రీస్తు ప్రభు మరణ సమయంలో మరణ తీర్పు విధానాన్ని ప్రత్యక్షంగా బైబిల్ సందేశం ద్వారా స్మరించుకున్నారు. మధ్యాహ్నం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మత గురువులు జోజిబాబు, నరేష్ బైబిల్ సందేశాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో కన్య స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, యువతీ యువకులు, పెద్దకోరుకొండి, ఎర్రబోయినపల్లి, చెన్నూరు, వెంకటాపురం, చిన్న కోరుకొండి క్రైస్తవులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ళ అరెస్ట్

**కల్లూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**



కల్లూరు ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్‌లో ఆదివారం టైర్ల పంక్చర్ల కొట్టులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రఘు తెలిపారు. సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి రూ. 52 వేల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాట, జూదం, కోడిపం దాలు లాంటి అక్రమ నిర్వహణలు చేస్తున్నట్లయితే తమకు సమాచారాన్ని అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రైతు ఆధారిత భీమా సౌకర్యాన్ని కల్పించాలి

### - కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం రైతులకు రైతు ఆధారిత భీమా కల్పించాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పలు మండలాల్లో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో సంభవించిన అకాలవర్షం కారణంగా పెనుబల్లి మండల పరిధిలోని పలుగ్రామలలో మామిడి చెట్లు విరిగిపోవడం, పంట చేతికి అందే సమయంలో మామిడి కాయలు రాలిపోవడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెనుబల్లి మండలంలో ఈ అకాల వర్షం కారణంగా నష్టపోయిన మామిడి రైతు తోటలను, రాలిపోయిన మామిడి కాయలను శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు. సండ్ర మాట్లాడుతూ కొన్ని చోట్ల కూరగాయలు, మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని, కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కాబట్టి రైతులకు ఎటువంటి నష్టం కలిగించమని రైతులకు హామి ఇచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు రైతు ఆధారిత భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులతో పాటు జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు, సర్పంచ్ శ్రీదేవి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మట్టల ఆదివారం పండుగ

### ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు





***కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :***

కామేపల్లిలో మట్టల ఆదివారం పండుగను క్రైస్తవ సోదరులు సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉపవాస దినాల్లో గుడ్‌ఫ్రైడే రాకను పురస్కరించుకొని పండుగను జరుపుకున్నారు. నిర్వహించారు. స్ధానిక ఆర్సీ ఎం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మానుకొమ్మలతో చర్చి చుట్టూ ప్రదక్షిణలు కూడా చేశారు. మట్టల ఆదివారం విశిష్టతను వివరించి జీసస్ సందేశాన్ని ఈ సందర్భంగా సింగరేణి విచారణ గురువులు రెవ. రెండ్. కనపర్తి ప్రకాశం వివరించి క్రైస్తవ సోదరులను చైతన్య పరిచారు. లోక రక్షకుడైన ఏసుక్రీస్తు సందేశానికి అనుగుణంగా సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభద్రం, చిప్పలపల్లి పుల్లయ్య, చిప్పలపల్లి రఘుపతి, శీలపాక వెంకటయ్య, శీలపాక శేషయ్య, చిప్పలపల్లి మార్కు, మార్కపూడి రాంబాబు, బుట్టి ప్రభాకర్, ఇలవరపు రాంబాబు, చిప్పలపల్లి బన్నీ, చిట్టి, మాగంటి నాగమణి, చిలుముల ఉపేంద్రమ్మ, రీనా, ఇలవరపు నిరీష, చిప్పలపల్లి స్వరూప, శీలపాక మాధవి, సునీత, అచ్చమ్మ, బుట్టి ప్రమీల, తేలూరి కురపమ్మ, సైదమ్మ, చిప్పలపల్లి అలివేలు, కురం రాంబాయమ్మ, మేదర లక్ష్మీ, దొడ్డిగర్ల ఆరోగ్యం, మేరి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో క్రైస్తవ సోదరుల ప్రదర్శన



***కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:***

కామేపల్లిలో క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని మ్రను కొమ్మలను చేతబట్టి గ్రామ పురవీధుల్లో సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో ప్రదర్శన నిర్వహించారు. సీఎస్ఐ చర్చి ఫాస్టర్ ప్రతాప్



ఆధ్వర్యంలో సంఘస్తులు, క్రైస్తవ సోదరులు ఉపవాసాలు ఉండి గుడ్‌ఫ్రైడే రాకను పురస్కరించుకొని ప్రదర్శన నిర్వహించారు. జీసస్ గీతాలను ఆలపించారు. చర్చి పాస్టర్ మట్టల ఆదివారం ప్రాధాన్యతను వివరిం చారు. . జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఈ ప్రదర్శనలో సంఘస్తులు అంతోటి అచ్చయ్య, దోమల బాలశౌరి, బియ్యని జీవరత్నం, ఏర్పుల పద్మ, యన్నమాల డానియల్, వై. వినోద్, స్రవంతి, ఏర్పుల యేసు, కాలంగి విజయరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులు, మహిళలు మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని జీసస్ సందేశానికి అనుగుణంగా నాటికను ప్రదర్శించారు. అదే విధంగా సాతానిగూడెంలో చర్చి ఫాస్టర్ దొడ్డిగర్ల ప్రభుదాస్ ఆధ్వర్యంలో కూడా మట్టల ఆదివారం పండుగను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో మ్రను కొమ్మలతో ప్రదర్శన నిర్వహించారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాటు పూర్తి

***ముదిగొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :***

ఈ నెల 3 సోమవారం 9:30 నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారిని ఎం ఇందిరాజ్యోతి తెలిపారు. మండలంలో 5పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మూడు సీ సెంటర్స్‌గా ఉన్నాయని తెలిపారు. తెలుగు మీడియం 266, ఇంగ్లీష్ మీడియం 275మంది విద్యార్థులు మొత్తంగా 541మంది విద్యార్థులు పరీక్షకు హాజరౌతున్నారని తెలిపారు.

## కాల్వలో పడి పాడిగేదె మృతి

***తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:***

భక్త రామదాసు నీటి కాల్వలో పడి పాడిగేదె మృతి చెందిన సంఘటన తిమ్మక్కపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. హస్నాబాద్‌కు చెందిన మాగి మాధవి శ్రీనిధి ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం పొంది పాడిగేదెను కొనుగోలు చేసి పాలు అమ్ముకుంటూ జీవనాధారం పొందుతుంది. కాగా గేదె సంరక్షణ కొరకు తన తల్లిగారి స్వగ్రామమైన తిమ్మక్కపేటకు పంపించింది. భక్తరామదాసు నీటిని వదలగా నీరు త్రాగేందుకు వెళ్లి చెరువులోకి వెళ్లే పైపులో ఇరుక్కుపోయి మృతి చెందింది. గేదెకు ఇన్సూరెన్స్ ఉండడంతో క్లైమ్ చేసి న్యాయం చేయాలని బాధితురాలు కోరింది.

## తక్షణమే నష్టపరిహారాన్ని అందజేయాలి



***కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:***

అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చి పంటలను క్షేత్రస్ధాయిలో సర్వే చేసి పంట నష్టపరిహారాన్ని సత్వరమే అందజేసి ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో వింజం నాగభూషణం అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. మొక్కజొన్న, మిర్చి పంట కళ్ళల్లో తడిచిపోవడం వలన రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. అధికారులు తక్షణమే సర్వే నిర్వహించి పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉప్పుతల వెంకన్న, ఉప్పరి సూర్యనారాయణ, కాటినేని కృష్ణమూర్తి, కిన్నెర రామచంద్రయ్య, రాయల సత్యనారాయణ, ఉపేందర్, వినుకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పాపన్న ఆశయ సాధన కోసం

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

***నూతనకల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:***

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్, ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలామాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలతో పాటు వర్ధంతి వేడుకలను కూడా ప్రభుత్వం అధికారికంగా చేయడం పట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధికారి ప్రతినిధి చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్, మండల అద్యక్షులు పులుసు లింగమల్లయ్య గౌడ్, మండల కార్యదర్శి అనంతుల ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

***నూతనకల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:***



ఈ నెల ఏడవ తేదీన మండల కేంద్రంలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మండలంలో పార్టీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు బాగస్వాములై కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపగడకు చేర్చాల్సిన భాద్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు అదిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, బద్దం ప్రశాంత్, చూడి లింగారెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి, శంకర్‌నాయక్, సురేందర్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## పోటీలు దేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయి



***నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:***

క్రీడా పోటీలు దేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఆయన చెప్పారు. ఆదివారం సుర్దేపల్లి గ్రామం నందు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ తోళ్ళ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు సూరేపల్లి రవి, తోళ్ళ వీరబాబు, చిట్టా సైదిరెడ్డి, తోళ్ళ గురవయ్య, లక్ష్మీనారాయణ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాధ్, పగిడికత్తుల సుదర్శన్, సంతోష్, వీరబాబు, మహిత్ పాల్గొన్నారు.

## చలో డిల్లీని జయప్రదం చేయండి



***నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:***

ఈ నెల 5వ తేదీన చేపట్టిన చలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఆదివారం జనరల్‌బాడీ సమావేశంలో చలో డిల్లీ కార్యక్రమం వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను, చట్టాలను కాలరాస్తోందని ఆయన విమర్శించారు. రైతులు, కార్మికులు, ప్రజా వ్యతిరేక చట్టాలను కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన అన్నారు. దుర్మార్గమైన చట్టాలను ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చెరుకు శ్రీను, సిహెచ్ నాగయ్య, తిరుపతయ్య, కనకారావు, మహేష్, వెంకటేశ్వర్లు, రవి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ జ్యూయలరీ ప్రారంభం

***ముదిగొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :***



ముదిగొండలోని నూతనంగా నిర్మించిన శ్రీ బాలాజీ జ్యూయలర్స్ షాపును ఆదివారం ఉదయం ఎంపీ నామ నాగేశ్వరరావు జ్యూయలరీ షాప్ ప్రొప్రైటర్ కుంభం మహేష్‌తో కలిసి ప్రారంభించారు. షాపును పరిశీలించారు. షాపు డిజైన్ చేసిన తీరు బాగుందని మండల ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉందని మహేష్‌ను అభినందించారు. కుంకుమ భరణిలను కొనుగోలు చేసి జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, సర్పంచ్ మందారపు లక్ష్మీ, మహేష్ తల్లి రమణకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, వెంకట్, ముదిగొండ సర్పంచ్ మందరపు లక్ష్మీ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోట్ల ప్రసాద్, బీఆర్‌ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తోట దక్కరావు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస్‌యాదవ్, ధనియాకుల వీరస్వామి, అమరబోయిన వీరబాబు, కనపర్తి మోహన్‌రావు, బత్తుల వీరారెడ్డి, కోలేటి శ్రీనివాస్‌రెడ్డి, పచ్చా సీతారామయ్య, అనంతరాములు, లక్ష్మీ పాల్గొన్నారు.

# "నిర్మాణ్" ద్వారా ఇళ్ల నిర్మాణాలు

**-గోదావరి ముంపు గ్రామాలలో నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇండ్ల నిర్మాణాలు**

**-దుమ్ముగూడెం మండలంలో సున్నంబట్టి, ఎం.కాశీనగరం గ్రామాలలో పేదలకు ఇండ్లు నిర్మాణాలు**

**-ఎంతో అండగా నిలిచారంటున్న గ్రామస్తులు**



దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

గత సంవత్సరం గోదావరి వరదల వల్ల సర్వం కోల్పోయి కట్టుబట్టలతో బయట పడ్డ గోదావరి ముంపు గ్రామాలకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. ఆ సంస్థ ద్వారా గోదావరి ముంపుకు గురై నేలమట్టమైన పూరిళ్ళ స్థానంలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టి బాధిత కుటుంబాలకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ అండగా నిలుస్తుంది. దుమ్ముగూడెం మండల పరిధిలోని ఎం.కాశీనగరం, సున్నంబట్టి గ్రామాలలో మొదటి విడతగా 74 ఇండ్ల నిర్మాణాలను ఆ సంస్థ చేపట్టింది. గత సంవత్సరం జూలై మాసంలో సంబవించిన వర్షాలు, గోదావరి వరదల వల్ల గోదావరి పరివాహక గ్రామాలైన ఎం.కాశీనగరం, సున్నంబట్టిలో అనేక పూరిళ్ళు నేలమట్టం అయ్యాయి. గోదావరి వరదలు తగ్గుముఖం పట్టిన అనంతరం నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ హైద్రాబాద్ (మాదాపూర్) చైర్మన్ మయూర్, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్‌ఖాదర్, పలువురు సభ్యులు దుమ్ముగూడెం మండలంలోని వరద ముంపుకు గురైన గ్రామాలలో పర్యటించారు. అక్కడ ప్రజలు పడుతున్న బాధలు వరదల వల్ల కలిగిన నష్టాన్ని కల్లారా చూసిన ఆర్గనైజేషన్ ప్రతినిధులు తమ సంస్థ ద్వారా వరద బాధిత కుటుంబాలకు చేయూత నివ్వాలనే సంకల్పంతో వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత వరద బాధితులకు నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పూర్తిగా దెబ్బతిన్న సున్నంబట్టి, ఎం.కాశీనగరం గ్రామాలలో కూలిపోయిన పూరి గుడిసెల స్థానంలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సంకల్పించారు. దీంతో ఆ ఆర్గనైజేషన్ ప్రతినిధులు గ్రామాలలో తరుచూ పర్యటిస్తూ బాధిత కుటుంబాలు బేస్ మెంట్ వరకు సొంత ఖర్చులతో నిర్మించుకుంటే తరువాత ఇండ్ల నిర్మాణం మేము పూర్తి చేస్తామని ముందుకు వచ్చారు. దీంతో గ్రామస్తులు అంగీకారం తెలపడంతో పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి ఇండ్ల నిర్మాణాలను చేపట్టింది. ఇందులో మొదటి విడుతగా ఎం.కాశీనగరం గ్రామంలో 60 ఇండ్లు, సున్నంబట్టి గ్రామంలో 13 ఇండ్లు



నిర్మించేందుకు పూనుకుని నిర్మాణాలను ప్రారంభించింది. బేస్ మట్టం వరకు బాధిత కుటుంబాలు నిర్మించుకోగా మిగతా ఇంటి నిర్మాణం నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ చేపట్టింది. ఇంటి నిర్మాణానికి అవసరమైన రేకులు, ఇటుకలు, సిమెంట్, కిటికీలు, గుమ్మం, తలుపులు, తదితర సామాగ్రిని బాధితులకు ఉచితంగా అందిస్తూ నిర్మాణాలు కొనసాగిస్తుంది.

**-ఎంతో అండగా నిర్మాణ్ సంస్థ .. గ్రామస్తులు**

మునుపెన్నడూ లేని విధంగా గత సంవత్సరం జూలై మాసంలో వచ్చిన గోదావరి వరదలకు కట్టుబట్టలతో బయట పడి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ ఎంతో అండగా నిలిచిందని ఎం.కాశీనగరం, సున్నంబట్టి గ్రామస్తులు ప్రభాతవార్తకు తెలిపారు. గోదావరి వరదల్లో నేలమట్టం అయిన తమ ఇండ్లను చూసి దిక్కుతోచని స్థితిలో చెట్టు చాటున, పుట్ట చాటున తలదాచుకుంటున్న తమకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చి తమ పరిస్థితిని చూసి చలించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావడం కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని, ఆ ధైర్యంతోనే తమ వంతు కృషిగా బేస్ మట్టం వరకు ఇండ్ల నిర్మాణాలను చేసుకుంటూ మిగతా నిర్మాణాన్ని ఆ సంస్థ చేపట్టడం జీవితంలో మర్చిపోలేమని వారు తెలిపారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలిచిందని వారు తెలిపారు.

**-మరిన్ని సేవలు ముందుకు ...**

నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మరిన్ని సంఘ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆర్గనైజేషన్ ప్రతినిధులు తెలిపారు. తన సంస్థ ద్వారా నిరుపేద కుటుంబాలకు కుట్టుమిషన్‌లు, తోపుడు బండ్లు, ఇండ్ల నిర్మాణాలను చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నామని నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు తెలిపారు. సారపాక గ్రామంలో కూడా ఒక ఇల్లు నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని ఎం.కాశీనగరం, సున్నంబట్టి గ్రామాలతో పాటు వర్క్‌షాపు, బైరాగులపాడు గ్రామాలలో కూడా వరదల వల్ల దెబ్బతిన్న పూరిగుడిసెల స్థానంలో ఇండ్లు నిర్మించి బాధిత కుటుంబాలకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని ఆర్గనైజేషన్ ప్రతినిధి సంతోష్ ప్రభాతవార్తకు తెలిపారు.



# క్రమబద్ధీకరణ పట్టాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:

జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు మండలాల్లో సింగరేణి సంస్థ ప్రభుత్వానికి సరెండర్ చేసిన భూముల్లో ఇళ్లు, వ్యాపార సముదాయాలను నిర్మించుకున్న ప్రజలు క్రమబద్ధీకరణ పట్టాల కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్న అనుదీప్ తెలిపారు. 2020 జూన్ 2వ తేదీ లోపు ఇళ్లు, వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, గతంలో క్రమబద్ధీకరణకు తిరస్కరణకు గురైన వారు సైతం తిరిగి దరకాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. ఈ నెల 1నుంచి జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 125 గజాల లోపు స్థలం ఉన్న వారికి ఉచితంగా, 125 గజాల కంటే ఎక్కువ స్థలం ఉన్న వారికి నామమాత్రపు రుసుముతో కరెంట్ బిల్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌ఫోటో, ప్రాపర్టీ ఫోటో, మొబైల్ నంబర్, ప్రాపర్టీ హద్దుల జిరాక్సు ప్రతులతో మీ సేవా కేంద్రాల్లో దరకాస్తు చేరసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థులు... మీ అందరికీ అభినందనలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ అనుదీప్ ప్రకటన జారీ చేశారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్నందుకు మీ అందరికీ నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. మీరు పరీక్ష రాసినందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్లను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండే విధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు, సురక్షిత మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, మీరందరూ ఎలాంటి అక్రమాలకు, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్‌తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన అభిలాషించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే రేగా

కరకగూడెం,ప్రభాతవార్తః



తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్‌ఎస్ అద్యక్షులు రేగా కాంతారావు కరకగూడెం మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు.పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంబించారు.చిరుమళ్ల గ్రామం నుంచి ఐలాపురం వరకు ఫ్లడ్ డ్యామేజ్ పనుల కోసం రూ.60 లక్షల నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.సమత్ భట్టుపల్లి గ్రామంలో డ్రైనేజి కాలువల నిర్మాణ పనులకోసం సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కరకగూడెం నుండి పడిగాపురం వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం సుమారు 3 కోట్లరూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న వంతెన పనులకు శంకుస్థాపన చేశారు.రేగళ్ల పంచాయతీలో మద్యలగూడెం, పడిగాపురం,మాదన్నగూడెం గ్రామాలలోనూతనంగా 24 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 3 అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భరంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతోనే పినపాక నియోజక వర్గం అబివృద్ధి చెందుతుందన్నారు.నియోజక వర్గంలోని పలు సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి నిదులు విడుదల చేశారు,ఈ మద్యకాలంలో నియోజక వర్గ అభివృద్ధి కోసం 3వందల కోట్ల రూపాయలను సీఎం కేసీఆర్ కృషితో మంజూరు అయినట్లు ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు. నాయకులు, కార్యకర్తలు. అభిమానులు, పార్టీ యువజన విభాగం నాయకుల,పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజలు తధితరులు పాల్గొన్నారు.